విలేకరులు కావలెను

భారత్ రిపోర్టర్ BHARATH REPORTER RNI.APTEL/16364/2023 తెలుగు దినపత్రిక

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

7668886666



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్


RNI.APTEL/2023/88573 తెలుగు దినపత్రిక

BHARATH REPORTER

BHARAT REPORTER RNI.APTEL/2023/88573 TELUGU DAILY NEWS PAPER

అనంతపురం - సంపుటి : 01 సంచిక : 124 ఎడిటర్.. కొట్లపల్లి ఫౌజియా పేజీలు : 08, వెల . రూ. 2/- ఆదివారం - 22 - డిసెంబర్ - 2024


### మహిళల చేత డ్యాన్స్ చేయించే వ్యాధి
## - డింగా డింగా వైరస్ ఏంటి?



న్యూఢిల్లీ : డింగా డింగా వ్యాధి సోకితే దాని ముఖ్యమైన లక్షణం శరీరం తీవ్రంగా వణికిపోతుంది. దాన్ని నియంత్రించడం చాలా కష్టం. అలా శరీరం వణుకుతున్నప్పుడు డాన్స్ చేస్తున్నట్టు బయట వారికి కనిపిస్తుంది. అందుకే డింగా డింగా అని దీనికి పేరు పెట్టారు. దీని బారిన పడిన రోగులు తీవ్ర జ్వరంతో, విపరీతమైన అలసటతో బాధపడుతూ ఉంటారు. కొందరికి పక్షవాతం

### విజయసాయిరెడ్డికి షాక్....
## ఈడీ నోటీసులు జారీ !



అమరావతి: వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డికి ఊహించని షాక్ తగిలింది. వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ నోటీసులు జారీ చేసింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో కాకినాడ సీ పోర్ట్ లిమిటెడ్, కాకినాడ సెజ్‌లోని వాటాలను బలవంతంగా లాగేసుకున్న కేసులో నిందితులపై ఈడీ ఉచ్చు బిగిస్తోంది.

### మీ ఇష్టారీతిన రయ్ అంటూ వెళుతున్నారా..
## అలా కుదరదు!



అమరావతి : ఏపీలో ఇక అలా కుదరదు. రయ్.. రయ్ మంటూ బైక్ పై దూసుకెళ్లే రోజులు పోయాయి. అది కూడా హెల్మెట్ లేకుండా మీ ఇష్టారీతిన వెళ్లడం ఇక కుదరని పని. అలా చేస్తే ఇక తిప్పలే అంటున్నారు ఏపీ పోలీసులు. ప్రమాదాల నివారణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలపై ఏపీ హైకోర్టు సీరియస్ కాగా, పోలీసులు కూడా అదే రీతిలో

## కాకినాడ పోర్టులో 6 రాష్ట్రాల దందా .. ! భారీ ట్విస్ట్ లు- పుదుచ్చేరి సహా



విజయవాడ : ఏపీలోని కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం పట్టుకునేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేరుగా రంగంలోకి దిగిన తర్వాత కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పవన్ టూర్, రేషన్ బియ్యం ఎగుమతులపై కన్నెర్ర చేసిన తర్వాత అధికారులు రంగంలోకి దిగారు. అప్పటి వరకూ పట్టుకున్న బియ్యాన్ని లైట్ తీసుకున్న వారంతా ఇప్పుడు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భారీ ట్విస్ట్‌లు ఎదురవుతున్నాయి. కాకినాడ పోర్టులో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై తీగ లాగితే డొంక కదిలినట్లు కొత్త కొత్త విషయాలు తెలుస్తున్నాయి. ముఖ్యంగా కాకినాడ పోర్టు నుంచి ఏపీ, తెలంగాణతో పాటు మొత్తం ఆరు రాష్ట్రాలు రేషన్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తేలింది. అలాగే ఓ కేంద్ర పాలిత ప్రాంతం మిగతా..2లో

### ఏపీలో మందుబాబులకు
# న్యూ ఇయర్ గిఫ్ట్..

- రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటన
- వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గింపు
- ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు
- షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్



అమరావతి: ఏపీలో మందుబాబులకు న్యూ ఇయర్ గిఫ్ట్ ఇచ్చింది ప్రభుత్వం. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్ తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో పలు బ్రాండ్లపై క్వార్టర్‌కు రూ.30 వరకు రేటు తగ్గనుందట.


పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి... మిగతా..2లో




### ఏపీలో మరోసారి
## భూకంపం..

- ప్రకాశం జిల్లాలో స్వల్ప భూప్రకంపనలు
- ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో కంపించిన భూమి
- ఇళ్లు, కార్యాలయాల నుంచి బయటకొచ్చిన జనాలు
- ఇటీవలే తెలుగు రాష్ట్రాల్లో భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్ పై 5గా నమోదు

## అమరావతికి ప్రపంచ బ్యాంకు భారీ రుణం




అమరావతి : ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గరి నుండి వరుస శుభ వార్తలే అందుతున్నాయి. కేంద్రం తో పొత్తు పెట్టుకోవడం తో రాష్ట్ర అభివృద్ధి మరింత స్పీడ్ అందుకుంది. పెండింగ్‌లో ఉన్న అన్ని పనులు అవుతుండడంతో రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూనే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నారు సీఎం చంద్రబాబు. మరోపక్క మంత్రి లోకేష్ సైతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున సంస్థలను తీసుకొచ్చి నిరుద్యోగుల్లో ఆనందం నింపుతున్నారు. తాజాగా ప్రపంచ బ్యాంకు అమరావతికి భారీ రుణాన్ని ఇస్తున్నట్లు ప్రకటించింది.ప్రస్తుతం మిగతా..2లో

# నాకు బుగ్గలు తల నిమరడం తెలీదు

### పర్యాటకంగా అభివృద్ధి చేయాలి.. పవన్ కళ్యాణ్

నేను మీకోసం ఒళ్లు వంచి పని చేస్తా

దూరంగా ఉన్నా.. ప్రజల కోసం పరితపిస్తా

మీ కష్టాలు తీర్చడానికి..



అల్లూరి సీతారామరాజు జిల్లా: తనకు తల నిమరడం, బుగ్గలు నిమరడం తెలియదని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. పార్వతీపురం మన్యం జిల్లా పర్యటనలో పవన్ కళ్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోసం ఒళ్లు వంచి పనిచేయడం మాత్రమే తెలుసని స్పష్టం చేశారు. జిల్లాలో పలు రోడ్ల అభివృద్ధికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ కోసం పని చేసే వ్యక్తుల సమూహాన్ని మీరు ఎన్నుకున్నారని.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. అధికారం లేనప్పుడు మన మన్యం ప్రాంతంలో తిరిగానని.. తనకు బుగ్గలు నిమరడం,తల నిమరడం తెలీదన్నారు. తాను దూరంగా ఉన్నా.. ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తినని స్పష్టం చేశారు. గిరిజన గ్రామం బాగుజోలలో రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా..2లో

అధికారం లేనప్పుడు మన మన్యం ప్రాంతంలో తిరిగానని.. తనకు బుగ్గలు నిమరడం, తల నిమరడం తెలీదన్నారు. తాను దూరంగా ఉన్నా.. ప్రజల కోసం నిరంతరం పరితపించే వ్యక్తినని స్పష్టం చేశారు.గిరిజన ప్రజలందరికీ మాటిస్తున్నాను, నేను మీకోసం ఒళ్లు వంచి పని చేస్తాను. పోరాట యాత్రలో ఇక్కడ పాడేరు, అరకు అన్ని గిరిజన ప్రాంతాల్లో తిరిగినప్పుడు మూడు ప్రధాన సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ఒకటి రోడ్లు, రెండు తాగు నీరు, మూడు యువతకి ఉపాధి అవకాశాలు' అని పవన్ కళ్యాణ్ వివరించారు.ఒక కిలోమీటరు అయినా నడిస్తే కానీ వారి సాధకబాధకాలు నాకు తెలియాలి. ఒక నలుగురు ఒక డోలిలో గర్భిణీ స్త్రీని మోసుకుంటూ వెళ్ళడానికి ఎంత ఇబ్బంది పడతారో తెలియాలి అంటే.. నేను నడవాలి అని చెప్పాను' అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.



## టార్గెట్ అదేనట..! చంద్రబాబు నోట ఆకస్మిక తనిఖీల మాట..

విజయవాడ : ఏపీలో ఆకస్మిక తనిఖీలకు పెట్టింది పేరైన సీఎం చంద్రబాబు మరోసారి దుమ్ముదులిపేందుకు సిద్ధమవుతున్నారు. శుక్రవారం కృష్ణా జిల్లా పెనమలూరులోని రైతు సేవా కేంద్రానికి వెళ్లిన చంద్రబాబు.. అక్కడ ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. రైతులకు సకాలంలో డబ్బులు అందుతున్నాయో లేవో తెలుసుకున్నారు. రాష్ట్రంలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లను సకాలంలో చేయడంతో వారికి పక్కాగా డబ్బులు అందేలా చూస్తామన్నారు. అనంతరం అధికారులను ఉద్దేశించి చంద్రబాబు మాట్లాడారు.చిన్న చిన్న పొరబాట్లు కూడా సవరించి లోపాల్లేని వ్యవస్థను రూపొందించేందుకు తాను ప్రయత్నిస్తున్నానని చంద్రబాబు అధికారులకు తెలిపారు. ఇవాళ చెప్పి వచ్చానని, త్వరలో ఆకస్మిక తనిఖీలు

మిగతా..2లో



## 30వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు - హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్ : ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో కేటీఆర్‌కు ఊరట లభించింది. ఈ నెల 30వ తేదీ వరకు ఆయన్ను అరెస్టు చేయవద్దని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. ఈ మేరకు ఏసీబీకి ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు కేసు విచారణ కొనసాగించవచ్చని ఏసీబీకి సూచించింది.ఫార్ములా ఈకార్ రేసింగ్ వ్యవహారంలో తనపై కేసు పెట్టడాన్ని సవాల్ చేస్తూ కేటీఆర్ కోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై హైకోర్టులో సుదీర్ఘ వాదనలు జరిగాయి. ప్రభుత్వం తరపున ఏజీ వాదనలు వినిపించగా.. కేటీఆర్ తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు.ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో కేటీఆర్‌పై ఏసీబీ కేసు నమోదు చేసి ఏజీ వాదించారు. ఇది అత్యవసర పిటిషన్ విచారణ కాదని చెప్పుకొచ్చారు. ఎఫ్‌ఈఓకు డబ్బుల చెల్లింపులో అక్రమాలు జరిగాయని హెచ్‌ఎండీఏ ఇందులో

మిగతా..2లో




## ఉచిత బస్సు అమలుపై ప్రభుత్వం తాజా ప్రకటన..!!

అమరావతి : ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేస్తామని చెప్పిన సూపర్ సిక్స్ అమలు పైన ఫోకస్ చేసింది. ఇప్పటికే పెన్షన్ రూ 4వేల కు పెంపుతో పాటుగా.. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలు చేస్తోంది. ఇక.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు పైన కొంత కాలంగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రభుత్వానికి ఆర్టీసీ అధికారులు నివేదిక ఇచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం ఈ పథకం అమలు పైన తాజా ప్రకటన చేసింది. ప్రభుత్వం కసరత్తు ఏపీలో మహిళలకు ఉచిత బస్సు అమలు చేస్తామని ఎన్నికల సమయంలో కూటమి నేతలు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఈ పథకం అమలు దిశగా ఆర్టీసీ అధికారుల

# సంక్రాంతి వంట...మంటే..!!

### పండుగకు సామాన్యులకు మోతనే...

పండుగలు వరుస పెట్టి వస్తున్న వేళ వంట నూనెల ధరలు కూడా పై పైకి ఎగసిపడడం ప్రధానంగా కనిపిస్తుంది.పండుగకు సామాన్యులకు వంటనూనె తప్పనిమోతనే.. .సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అశనిపాతం తప్పకుండా ప్రభుత్వం ధరల నియంత్రణకు చొరవ చూపాలని, లేదంటే తక్కువ ధరకు నూనె అందించేలా ప్రత్యేక కేంద్రాలను, రేషన్ షాపుల్లో నూనె ఇచ్చేలా ఏర్పాటును చేయాలని కోరుతున్నారు. పండుగల వేళ ప్రభుత్వం స్పందిస్తుందా? కూలి పనులు చేసుకుని జీవనం సాగించే వారికి ధరల బాదుడును తగ్గించడానికి ప్రభుత్వం చొరవ చూపితేనే పండుగలు చేసుకోగలుగుతామని వారు చెబుతున్నారు. మరి వంటనూనె ధరలు నియంత్రణకు ప్రభుత్వాలు ఎటువంటి చొరవ తీసుకుంటాయనేది వేచి చూడాల్సిందే.

**వంటనూనెల ధరల షాక్!**
**సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అశనిపాతం**
**దుకాణం దారులు ధరలు మరింత పెరిగే అవకాశం**




అమరావతి: ఒకపక్క క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి వంటి పండుగలు వరుస పెట్టి వస్తున్న వేళ వంట నూనెల ధరలు కూడా పై పైకి ఎగసిపడడం ప్రధానంగా కనిపిస్తుంది.అజమాయిషి లేక వంట నూనె ధరలు మండిపోతున్నాయి. సామాన్య మధ్య తరగతి ప్రజలకు పండుగ పూట ఇబ్బంది పెడుతున్నాయి.బాగా పెరిగిన వంట నూనె ధరలు అయిదారు నెలల క్రిందట

మిగతా..2లో

## మహిళల చేత డ్యాన్స్ చేయించే వ్యాధి
# - డింగా డింగా వైరస్ ఏంటి?

మొదటి పేజి తరువాయి

పక్షవాతం వచ్చినట్టు అనిపిస్తుంది. మరికొందరు నడవలేక ఇబ్బంది పడిపోతూ ఉంటారు.అంతు పట్టని రోగాలు పుడుతున్న కాలం ఇది. ఇప్పుడు మరొక వింత వ్యాధి ఆఫ్రికాలోని ఉగాండాలో కనిపిస్తోంది. దీని పేరు డింగా డింగా. ఇది సోకితే ఆ మనుషులు డాన్స్ చేస్తున్నట్టు కదులుతూనే ఉంటారు. ముఖ్యంగా ఇది మహిళలకు, బాలికలకు మాత్రమే సోకుతుంది. తీవ్రమైన శరీర వణుకు వల్ల డాన్స్ చేస్తున్నట్టు ఉంటుంది. ఇది ఎందుకు వస్తుందో? దీని చికిత్స ఏంటో తెలుసుకునేందుకు వైద్యులు ప్రయత్నిస్తున్నారు.ఉగాండాలోని బుండిబుగ్యా నగరంలో సుమారు 300 మంది ఈ వ్యాధి బారిన పడ్డారు. అయితే ఈ వ్యాధి వల్ల మరణించిన సంఘటనలు మాత్రం ఎక్కడా ఎదురుకాలేదు. చాలామంది రోగులు చిన్నపాటి చికిత్సతోనే వారంలోపు కోలుకొని సాధారణ మనుషులు అయ్యారు.అసలు ఈ కొత్త వైరస్ ఏంటో తెలుసుకునేందుకు వైద్య నిపుణులు ఆ వ్యాధిని పరిశీలిస్తున్నారు. బాధిత వ్యక్తుల నుండి నమూనాలను సేకరించి ఆరోగ్య మంత్రిత్వ శాఖకు పంపారు. ఈ రోగుల చికిత్సకు యాంటీబయోటిక్స్‌ను అధికంగా ఉపయోగిస్తున్నారు. ఇది మంచి ఫలితాలను అందించడంతో ఊపిరి పీల్చుకున్నారు వైద్యాధికారులు.డింగా డింగా వైరస్ ఎలా వస్తుందో ఎందుకు వస్తుందో మాత్రం ఇప్పటివరకు కారణం తెలియదు. ఈ వ్యాధి చుట్టూ ఎన్నో ఊహాగానాలు సాగుతున్నాయి. వైరల్ ఇన్ఫెక్షన్ల నుండి కొన్ని పర్యావరణ అంశాల వరకు కారణాలుగా భావిస్తున్నారు. కానీ ఖచ్చితంగా కారణాలు మాత్రం తెలుసుకోలేకపోతున్నారు.1518లో ఫ్రాన్స్‌లోని స్ట్రాస్‌బర్గ్ అని పిలిచే ప్రాంతంలో డాన్సింగ్ ప్లేగ్ అనే వ్యాధి వచ్చిం.ది అప్పుడు కూడా ప్రజలు రోడ్లపైనే డ్యాన్సులు వేసుకుంటూ అవిశ్రాంతంగా నృత్యం చేశారు. అలా అలసి అలసి ఒకచోట పడిపోయి ఎంతో మంది మరణించారు. కూడా ఇప్పుడు దానిని పోలినట్టే ఈ డింగా డింగా వ్యాధి కూడా వచ్చింది. దీని వ్యాప్తిని అరికట్టడానికి ఆరోగ్య కార్యకర్తలతో కలిసి ప్రభుత్వాలు పనిచేస్తున్నాయి. యాంటీబయోటిక్స్‌ను అందిస్తే త్వరగా కోలుకునేలా చేస్తున్నారు. దీనివల్ల ఇప్పటికీ ఒక ప్రాణం కూడా పోలేదు. కాబట్టి దీన్ని ప్రాణాంతక వ్యాధిగా పరిగణించడం లేదు.

## విజయసాయిరెడ్డికి షాక్....
# ఈడీ నోటీసులు జారీ !

మొదటి పేజి తరువాయి

వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తనయుడు వై. విక్రాంత్‌రెడ్డి, ఎంపీ విజయసాయి రెడ్డి, ఆయన అల్లుడి సోదరుడు పెనక శరత్ చంద్రారెడ్డి, పీకేఎఫ్ శ్రీధర్, ఎల్ఎల్‌పీ ప్రతినిధులకు ఈడీ నోటీసులు జారీ చేసింది. అయితే వైసీపీ రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి ఈడీ నోటీసులు జారీ కావడంపై ఇంకా ఆయన స్పందించలేదు. దీనిపై ఎంత నిజం ఉందో తెలియాల్సి ఉంది. మరి ఈడీ నోటీసులను ఎంపీ విజయసాయి రెడ్డి ఎలా ఎదుర్కొంటారో చూడాలి.

## మీ ఇష్టారీతిన రయ్ అంటూ వెళుతున్నారా..
# అలా కుదరదు!

మొదటి పేజి తరువాయి

చర్యలకు సిద్ధమవుతున్నారు.ఇటీవల ఏపీలో రోడ్డు ప్రమాదాలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రోడ్డు ప్రమాదాలలో కూడా ఎక్కువగా యువత మృతి చెందుతున్న విషయాన్ని కూడా ఉన్నత న్యాయస్థానం ప్రస్తావించింది. అది కూడా హెల్మెట్ ధారణ పాటించక పోవడంతోనే, ప్రమాదాలలో మృతుల సంఖ్య ఎక్కువగా పెరుగుతుందన్న అభిప్రాయాన్ని కోర్టు వ్యక్తం చేసింది. ఈ వ్యాఖ్యలపై ప్రభుత్వం కూడా స్పందించి పోలీసులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది.అది కూడా ఇప్పటి నుండి బైక్ నడిపే వ్యక్తి మాత్రమే కాకుండా, బైక్ పై వెనుకగా కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధారణ పాటించేలా చర్యలు తీసుకోనున్నారు పోలీసులు. ఈ నిబంధన పక్కాగా అమలు చేయాలన్న సంకల్పంతో పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారట. అలాగే రవాణా శాఖ అధికారులు కూడా యువతను ప్రమాదాలపై చైతన్య పరిచేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ప్రతి ఒక్కరూ నిబంధనలకు అనుగుణంగా వాహనాలను నడపాలని, లేనియెడల జరిమానాల భారం మోయాల్సిందేనని ప్రభుత్వం కూడా హెచ్చరిస్తోంది. ప్రమాదాల నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు వాహనదారులు సైతం సహకరించాలని సంబంధిత అధికారులు సైతం కోరుతున్నారు. ఇప్పటి నుండి ఏపీలో ఇష్టారీతిన వాహనాలను నడపడం కుదరదని, వాహనదారులు తస్మాత్ జాగ్రత్త అంటున్నారు పోలీసులు. ఏదిఏమైనా న్యాయస్థానం ఆవేదన వ్యక్తం చేసింది.. ప్రమాదాలలో యువత మృత్యువాత చెందడంపైనే కాబట్టి, ఇప్పటికైనా హెల్మెట్ ధారణ పాటిద్దాం.. ప్రమాదాల సమయంలో మన ప్రాణాలను కాపాడుకుందాం!.

# టార్గెట్ అదేనట..!
## చంద్రబాబు నోట
## ఆకస్మిక తనిఖీల మాట..

మొదటి పేజి తరువాయి

త్వరలో ఆకస్మిక తనిఖీలు చేపడతానని సీఎం అధికారులకు వెల్లడించారు. భవిష్యత్తులో ధాన్యం సేకరణ ఎక్కడ జరుగుతుందో చూసి అక్కడికి వెళ్లిపోతానన్నారు. తప్పు జరిగితే ఎవరినీ ఉపేక్షించేది లేదన్నారు. పని చేయకపోతే కష్టమని అధికారులనుద్దేశించి చంద్రబాబు వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం ద్వారా అధికారుల్లో జవాబుదారీ తనం తీసుకొస్తామన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిందేనని, అందుకే తాను ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు చంద్రబాబు అధికారులకు తేల్చిచెప్పేశారు. పెనమలూరు రైతు భరోసా కేంద్రంలో తాను చూసిన పరిస్థితులపై అధికారులకు చంద్రబాబు వివరించారు. ధాన్యం సేకరణ విషయంలో అధికారులు మరింత చురుగ్గా పనిచేయాలని చంద్రబాబు వారికి సూచించారు.

## అమరావతికి ప్రపంచ బ్యాంకు భారీ రుణం

మొదటి పేజి తరువాయి

అమరావతికి 6,700 కోట్ల రూపాయల రుణం ఇప్పటికే ఏడీబీ నుంచి అందుకున్నది. తాజాగా ప్రపంచ బ్యాంకు కూడా రాజధాని నిర్మాణానికి 6,800 కోట్ల రూపాయల రుణం ఇవ్వడానికి ఆమోదం తెలిపింది. ఈ రెండు ప్రధాన సంస్థల నుంచి మొత్తం 13,500 కోట్ల రూపాయల నిధులు సమకూరుస్తామని కేంద్రం ప్రకటించింది.అమరావతి నిర్మాణ పనులపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సీఆర్డీఏకి 33,137.98 కోట్ల రూపాయల విలువైన 45 ఇంజినీరింగ్ పనుల్ని ఆమోదించింది. ఇందులో భాగంగా ఐఏఎస్, గెజిటెడ్ అధికారులు, 4వ తరగతి ఉద్యోగుల క్వార్టర్లు, రహదారులు, వరద నివారణ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాలు వంటివి ఉంటాయి. ఈ పనులన్నీ త్వరగా పూర్తి చేయడం కోసం కూటమి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇటీవల ప్రభుత్వానికి అమరావతి నిర్మాణానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలను తీసుకోవడం జరిగింది. గతంలో హడ్కో ద్వారా 11,000 కోట్లు, జర్మనీలోని కేఎఫ్‌డబ్ల్యూలో నుంచి 5,000 కోట్లు రుణాలు తీసుకోవడానికి సీఆర్‌డీఏకి అనుమతులు ఇచ్చినట్లు ప్రభుత్వం ప్రకటించింది.రాజధాని అమరావతి మూడేళ్లలో పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు మరియు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెల్లడించారు. వచ్చే జనవరిలో 62,000 కోట్ల రూపాయలతో టెండర్లు పిలుస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఈ క్రమంలో రాజధాని నిర్మాణం ముమ్మరం అవుతోంది. రాజధాని అమరావతిని వేగంగా నిర్మించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరియు అంతర్జాతీయ సంస్థలు సమన్వయంతో పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నాయి. ఈ నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతం మౌలిక సదుపాయాల పరంగా మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నారు.

# కాకినాడ పోర్టులో
# 6 రాష్ట్రాల దందా .. !

మొదటి పేజి తరువాయి



పుదుచ్చేరి కూడా ఇందులో ఉన్నట్లు తేలింది. ఏపీ, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఛత్తీస్ ఘడ్, బీహార్,జార్కండ్ నుంచి రేషన్ బియ్యం అక్రమంగా కాకినాడ పోర్టుకు చేరుకుని ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నట్లు తెలుస్తోంది.ఏపీ పౌరసరఫరాల శాఖ రేషన్ బియ్యం అక్రమ ఎగుమతులపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే 13 కేసులు నమోదు చేసి 137 మిల్లులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తించింది. ఇందులోనే ఏపీ,తెలంగాణతో పాటు మొత్తం ఆరు రాష్ట్రాలు, పుదుచ్చేరిలో మిల్లుల నుంచి ఇలా బియ్యం ఎగుమతి చేస్తున్న సంస్థలకు చేరుతున్నట్లు తేలింది. ముంబై, ఢిల్లీ కేంద్రాలుగా కొంతమంది వ్యక్తులు రేషన్ మాఫియాను నిర్వహిస్తూ ఈ ఎగుమతుల వెనుక ఉన్నట్లు సమాచారం. దీంతో ఇదంతా కేంద్ర, రాష్ట్రాలకు తెలిసి జరుగుతుందని అర్థమవుతోంది.

# 30వరకు కేటీఆర్‌ను అరెస్ట్ చేయొద్దు - హైకోర్టు ఆదేశాలు

మొదటి పేజి తరువాయి





హెచ్ఎండీఏ ఇందులో భాగస్వామి కాకున్నా రూ.55 కోట్లు చెల్లించిందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పూర్తి స్థాయి విచారణ జరిగితే ఎవరెవరికి ఎలాంటి లద్ధి చేకూరిందనేది తేలుతుందన్న ఏజీ వాదనలు వినిపించారు.కేటీఆర్ తరఫు న్యాయవాది సుందరం వాదనలు వినిపిస్తూ అగ్రిమెంట్ ప్రకారం చెల్లింపులు చేస్తే ఉల్లంఘన ఎలా అవుతుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 13(1), 409 అనే సెక్షన్లు ఈ కేసుకు వర్తించవన్నారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్‌లో అక్రమాలు జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తు లేదని వాదించారు. 18న ఫిర్యాదు చేస్తే 19వ తేదీన ఎఫ్ఐఆర్ నమోదు చేశారని. ఎలాంటి ప్రాథమిక దర్యాప్తు చేయకుండానే ఎఫ్ఐఆర్ నమోదు చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు.ఈ కేసులో పీసీ యాక్ట్ వర్తించదని కేటీఆర్ తరఫు న్యాయవాది వాదించారు. పీసీ యాక్ట్ ప్రకారం. డబ్బులు ఎవరికి వెళ్తాయో వాళ్లనే నిందితులుగా చేర్చాల్సి ఉంటుందని చెప్పారు. కానీ ఇక్కడ రేసింగ్ సంస్థకు డబ్బులు అందాయని గుర్తు చేశారు. డబ్బులు తీసుకున్న సంస్థ పేరును ఈ కేసులో చేర్చలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అసలు ఇది అవినీతి కేసు ఎలా అవుతుందని వాదనలు వినిపించారు.“డిసెంబర్ 18న సాయంత్రం 5.30కు ఏసీబీ కేసు నమోదైతే.. డిసెంబర్ 19న ఎఫ్ఐఆర్ ఫైల్ అయ్యింది. ఎటువంటి ప్రాథమిక విచారణ చేయకుండానే.. కేవలం ఒక్క రోజులోనే ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. ఎఫ్ఐఆర్ ఫైల్ చేసేముందు సరిగ్గా విచారించకుండానే సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా వ్యవహరించారు. ఎలాంటి నేరపూరితమైన చర్య లేకుండా అవినీతి నిరోధక చట్టం 13(1)(ఎ) సెక్షన్ కింద అసలు కేసు ఎలా నమోదు చేశారు..? ఫార్ములా-ఈ రేస్ నిర్వహించడం సరైనదా కాదా అనే నిర్ణయాన్ని కొత్త (కాంగ్రెస్) ప్రభుత్వం తీసుకోవచ్చు.. కాని అవినీతి నిరోధక చట్టం 13(1)(ఎ) సెక్షన్ కింద కేసు నమోదు చేయడానికి ఆస్కారమే లేదు” అని కేటీఆర్ తరఫు న్యాయవాది సీఏ సుందరం వాదించారు.డబ్బు అందుకున్న ఫార్ములా-ఈ నిర్వాహకులను కనీసం నిందితులుగా ఎఫ్ఐఆర్‌లో పేర్కొనలేని కేటీఆర్ తరపున న్యాయవాది లెవెనత్తారు. ఇప్పటికే ప్రభుత్వానికి వాళ్ళకి మధ్య ఆర్బిట్రేషన్ కేస్ పెండింగ్ ఉందని కాబట్టే వాళ్లను నిందితులుగా చేర్చలేదని గుర్తు చేశారు. ఈ కేస్‌లో ఇలాంటి లూప్‌హోల్స్ చాలా ఉన్నాయి అని తెలిపారు. “డబ్బు బదిలీ జరిగిన 14 నెలల తర్వాత కేసు పెట్టారు.. ఇది రాజకీయ ప్రేరేపితమైన కేస్ తప్ప ఇంకోటి కాదు. ఒక్క రూపాయి కూడా కేటీఆర్‌కు వచ్చినట్టు రుజువు లేదు, కేస్‌లో అటువంటి ఆరోపణ కూడా లేదు. వీటన్నింటిని పరిగణిస్తూ.. తదుపరి విచారణపై స్టే ఇవ్వాలి” అని కోర్టును అభ్యర్థించారు.ఇరువైపు వాదనలు విన్న న్యాయస్థానం కేటీఆర్ ను డిసెంబర్ 30వ తేదీ వరకు అరెస్ట్ చేయవద్దని ఏసీబీని ఆదేశించారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 27వ తేదీకి వాయిదా వేసింది.మాజీ మంత్రి కేటీఆర్‌పై తెలంగాణ ఏసీబీ గురువారం కేసు నమోదు చేసింది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారని అభియోగం మోపింది. కేటీఆర్‌పై 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసింది. 13 (1) ఎ, 13 (2) పీసీ యాక్ట్, 409, 120బి కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులను సవాల్ చేస్తూ కేటీఆర్ ఉన్నత న్యాయస్థానంలో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇవాళ కేటీఆర్ విచారించి ఉత్తర్వులను జారీ చేసింది.

# నాకు బుగ్గలు తల నిమరడం తెలీదు

మొదటి పేజి తరువాయి



ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.‘నా పేషికి కూడా ఒకటే మాట చెప్పాను. రెండు నెలలకొకసారి 10 రోజుల చొప్పున నేను మన్యం ప్రాంతం మొత్తం తిరగాలి అని. గిరిజన ప్రజలందరికీ మాటిస్తున్నాను, నేను మీకోసం ఒళ్లు వంచి పని చేస్తాను. పోరాట యాత్రలో ఇక్కడ పాడేరు, అరకు అన్ని గిరిజన ప్రాంతాల్లో తిరిగినప్పుడు మూడు ప్రధాన సమస్యలు నా దృష్టికి వచ్చాయి. ఒకటి రోడ్లు, రెండు తాగు నీరు, మూడు యువతకి ఉపాధి అవకాశాలు’ అని పవన్ కళ్యాణ్ వివరించారు.‘దాదాపు ఇక్కడ 20 కి పైగా జలపాతాలు ఉన్నాయి. మన విజయనగరం జిల్లా, పార్వతీపురం ఇవన్నిటిలో అద్భుతమైన ప్రకృతి సౌందర్యం ఉంది. ఇక్కడ టూరిజంని అభివృద్ధి చెయ్యాలి. ఈ రోడ్డు వేయడానికి రూ.9.30 కోట్ల ఖర్చు అవుతోంది. నేను అన్యాయం అయిపోయాను అని చెప్పిన బిడ్డ.. మీదగ్గర ఓట్లు వేయించుకుని 5 సంవత్సరాల పాలనలో మీకు రోడ్లు వేయలేకపోయారు. రుషికొండ ప్యాలెస్‌కి రూ.500 కోట్లు ఖర్చుపెట్టారు. కానీ మన గిరిజన ప్రాంతం బాగుజోలలో రూ.9.50 కోట్లతో రోడ్లు వేయలేకపోయారు’ అని డిప్యూటీ సీఎం విమర్శించారు.‘గిరిజన ప్రజలందరికీ, మన్యం ప్రాంతం ప్రజలందరికీ కూటమి ప్రభుత్వం తరపున మాట ఇస్తున్నాను. మీకోసం అహర్నిశలు ఎండనకా, వాననకా కష్టపడటానికి సంసిద్ధంగా ఉన్నాము. ఇందాక కలెక్టర్ వర్షం పడుతుంది కొంచెం సేపు ఆగుదాం అన్నప్పుడు ఒకటే మాట చెప్పాను. ఒక కిలోమీటరు అయినా నడిస్తే కానీ వారి సాధకబాధకాలు నాకు తెలియాలి. ఒక నలుగురు ఒక డోలిలో గర్భిణీ స్త్రీని మోసుకుంటూ వెళ్ళడానికి ఎంత ఇబ్బంది పడతారో తెలియాలి అంటే.. నేను నడవాలి అని చెప్పాను’ అని ఉప ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.‘ప్రజల కష్టాలు తీర్చమని కోరి తిరుమల కొండ ఎక్కాను. నేను ఈ రోజున అలా మన కొండ ఎక్కాను. మన కష్టాలు తీరడానికి పని చేస్తాను. మీరు రోడ్డు వేసేలోపు కనీసం రోడ్డు రౌలర్లతో చదును చేయించమని అధికారులకు ఆదేశించాను. 9 కిలోమీటర్ల బీటీ రోడ్డు వచ్చేలోపు మట్టి రోడ్డు వేయమని చెప్పాను. ఈరోజైతే తుపాను ఉంది కానీ.. శీతాకాలం కాబట్టి నిర్మాణం ప్రారంభించమన్నాను. దాన్ని కూడా నేనే ఉపముఖ్యమంత్రి పేషీ నుండి పర్యవేక్షిస్తాను’ అని పవన్ స్పష్టం చేశారు.‘గతంలో ఒక్క మంత్రి అయినా వచ్చాడా? నేను అధికారం రాక మునుపు ప్రజల్లో ఉన్నాను. అధికారం వచ్చాక కూడా నేను మీకోసమే పని చేస్తాను. మన మన్యం ప్రాంతం యువతకి మాటిస్తున్నాను. ఇక్కడ టూరిజం వైపు కానీ ఇతర మార్గాల ద్వారా కానీ మీకు ఉపాధి మార్గం కనిపెడతాం. అందుకే 2 నెలలకొకసారి 3 రోజుల పర్యటన పెట్టుకుంటాను’ అని పవన్ కళ్యాణ్ హామీ ఇచ్చారు.‘సినిమాల కోసం అరిచి మీ అభివృద్ధి మర్చిపోతున్నారు. సినిమాలు సరదాలకి వెచ్చించాలి అంటే డబ్బులు ఉండాలి. మీలో సమర్థత, ఉపాధి అవకాశాలు ఉండాలి కదా? 2017లో మాట ఇచ్చా, నిలబడ్డా. వెనక్కి వెళ్ళను. ఈరోజు ఇంకో మాట ఇస్తున్నాను. ఇక్కడికి నేను కేవలం రోడ్ల కోసమే రాలేదు. మీ కష్టాలు బాధలు తెలియాలి. యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలి అంటే ఎలాంటి నైపుణ్యం మీకు కావాలి అనేవి తెలుసుకోవాలి. ఇది నేను 5 సంవత్సరాల తరువాత కోసం చెప్పట్లా. వచ్చే సంవత్సరం లోపు ఏమి చేస్తే బాగుంటది అని ఆలోచిస్తున్నాను’ అని వ్యాఖ్యానించారు.


# ఉచిత బస్సు అమలుపై ప్రభుత్వం తాజా ప్రకటన..!!

మొదటి పేజి తరువాయి

తెలంగాణ, కర్ణాటకలో పర్యటించిన ఆర్టీసీ ఉన్నతాధికారులు అక్కడ అమలు అవుతున్న ఈ పథకం గురించి పూర్తి సమాచారం సేకరించారు. ఈ పథకం అమలు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం పైన పడే ఆర్థిక భారం.. లోటు భర్తీ, మహిళలకు అమలు చేయటం ద్వారా పురుషుల అభిప్రాయాలు.. ఆటో వాలా నుంచి వస్తున్న అభ్యంతరాల గురించి చర్చించారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ప్రయాణం కల్పిస్తామని కూటమి నేతలు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ఈ పథకం అమలు పైన రవాణా శాఖ మంత్రి రాం ప్రసాద్ రెడ్డి కీలక ప్రకటన చేసారు. త్వరలో మహిళలకు ఉచిత బస్ సదుపాయం కల్పిస్తామని చెప్పారు. ప్రజలకు అందుబాటులో ఏపీఎస్ఆర్టీసీ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ సర్వీస్‌ను మంత్రి ప్రారంభించారు. కార్గో సర్వీస్‌ను డోర్ డెలివరీ ప్రారంభించటం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రజలకు సేవ చేసే సిబ్బంది మరింత చేరువ కావటానికి డోర్ డెలివరీ సేవలు ప్రారంభించినట్లు తెలిపారు. మంచి బస్సులను ప్రయాణికుల కోసం సిద్ధం చేశామన్నారు. కొద్ది రోజుల్లో 500 కొత్త బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కొత్త సంవత్సరం ప్రారంభమైన తరువాత జనవరి నెలలోనే ఈ పథకం అమలు దిశగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. సంక్రాంతి వేళ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు పథకం అమల్లోకి తీసుకు రావాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న బస్సుల సంఖ్య.. పెంచాల్సిన అవసరం.. ఏ కేటగిరీ బస్సుల్లో ముందుగా అమలు చేయాలనే అంశం పైన అధ్యయనం చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, ఏసీ బస్సులు మినహా అన్ని కేటగిరీల్లోనూ అమలు చేయాలనేది ప్రభుత్వ ఆలోచనగా సమాచారం. దీంతో, సంక్రాంతికి ఈ పథకం అమలయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సంక్రాంతి వంట...మంటే..!!

మొదటి పేజి తరువాయి



బాగా పెరిగిన వంట నూనె ధరలు అయిదారు నెలల క్రిందట 100 రూపాయలకు దిగువన ఉన్న పామాయిల్ రేటు ఇప్పుడు కొండెక్కి కూర్చుంది. తాజాగా పామాయిల్ ధర ఇప్పుడు 150 రూపాయలకు పైగా చేరింది. ఇక పండుగ సీజన్ ముందు నూనె వినియోగం ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల అదనంగా ఖర్చు కూడా భరించవలసి వస్తుంది. వంట నూనెల పై రెండు నెలలవీధిలో లీటర్ కు కనిష్టంగా 20 రూపాయల ధర పెరిగింది.ధరలు పెరగటంతో సామాన్యులపై భారం దీంతో నెలకు 9 కోట్ల రూపాయల అదనపు భారాన్ని ప్రతి జిల్లాలోని ప్రజలు మోయాల్సి వస్తుంది. విపరీతంగా పెరిగిన వంట నూనె ధరలతో సంక్రాంతి పండుగకు ఏం వండుకోవాలి అన్నట్టు సామాన్య మధ్య తరగతి ప్రజలు సందిగ్ధంలో పడుతున్నారు.ఈ నెలలోనే పొద్దుతిరుగుడు నూనె, పామాయిల్ లీటర్ కు సగటున 20 రూపాయలు ధర పెరిగింది. ఇక వేరుసెనగ నూనె ధర 170 నుంచి 175 రూపాయల మధ్య కొనసాగుతుంది. అయితే దీని ధరలో పెద్దగా హెచ్చుతగ్గులు లేకపోవడంతో సామాన్యులు ఊపిరి పీల్చుకుంటున్నారు. ధరలను తగ్గించేందుకు ప్రభుత్వ చొరవ ప్రస్తుతం పండుగ సీజన్లో నూనెల ధరలు పెరగడం సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అశనిపాతంగా మారింది. మరోవైపు దుకాణం దారులు ధరలు మరింత పెరిగే అవకాశం ఉండడంతో కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి.

# ఏపీలో మరోసారి భూకంపం..

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. ముండ్లమూరు, తాళ్లూరు మండలాల్లో పలు చోట్ల భూమి కంపించింది. దీంతో జనాలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో ప్రకంపనలు వచ్చాయని స్థానికులు చెప్పారు. ముండ్లమూరు ప్రభుత్వ పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. ఇళ్లు, ప్రభుత్వ ఆఫీసుల నుంచి జనాలు బయటకు పరిగెత్తారు. కాగా, ఇటీవల తెలుగు రాష్ట్రాలను భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. ములుగు జిల్లాలోని మేడారం కేంద్రంగా రిక్టర్ స్కేల్ పై 5 తీవ్రత కలిగిన భూకంపం భయపెట్టిన విషయం తెలిసిందే. గోదావరి పరిసర ప్రాంతాలతో పాటు ఏపీలోని పలు జిల్లాల్లో కూడా ప్రకంపనలు నమోదయ్యాయి.

## ఏపీలో మందుబాబులకు
# న్యూ ఇయర్ గిఫ్ట్..

మొదటి పేజి తరువాయి

పూర్తి డీటేల్స్ తెలుసుకుందాం పదండి...

అధికారంలోకి రాగానే తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెస్తామని కూటమి పార్టీలు హామి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ మేరకు సీఎంగా ఛార్జ్ తీసకోగానే.. చంద్రబాబు.. ఆ దిశగా తీవ్ర కసరత్తు చేసి నూతన మద్యం పాలసీని ప్రవేశపెట్టారు. అయితే నాణ్యమైన మద్యం అందుబాటులోకి వచ్చినప్పటికీ.. ధరలు మాత్రం పెద్దగా తగ్గలేదని మందుబాబులు చిన్నబుచ్చున్నారు. వారికి లేటెస్ట్ గుడ్ న్యూస్ ఏంటంటే.. ప్రభుత్వం చర్చలు అనంతరం సుమారు 11 మద్యం తయారీ కంపెనీలు బేసిక్ ప్రైస్‌ను తగ్గించేశాయి. దీంతో సదరు కంపెనీల నుంచి రాష్ట్ర బెవరేజస్ సంస్థ లిక్కర్ కొనే రేటు తగ్గింది. ఈ కారణంగా వివిధ బ్రాండ్ల మద్యం ఒక్కో క్వార్టర్ ధర ఎంఆర్‌పిపై రూ.30 వరకూ తగ్గుతోందట. ఇది మద్యం ప్రియులకు ఊరటనిచ్చే విషయంగానే చెప్పాలి. ఇక లిక్కర్ రేట్స్ విషయంలో సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడైనా ఎమ్మార్పీ కంటే ఒక్క రూపాయి ఎక్కువ ధరకు అమ్మినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలానే బెల్ట్ షాపులకు మద్యం అమ్మితే.. ఆ షాపులకు మొదటి తప్పు కింద రూ.5 లక్షలు ఫైన్ వేయనున్నట్లు తెలిపారు. రెండోసారి అదే తప్పు రిపీట్ చేస్తే షాపు లైసెన్స్ క్యాన్సిల్ అవుతుందని క్లియర్ కట్‌గా చెప్పేశారు. ప్రతి షాపు దగ్గర ధరల పట్టిక బోర్డులు ఉండాలని సూచించారు. ఆకస్మిక తనిఖీలతో పాటుగా.. టోల్ ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. షాపుల ఓనర్లపై ఎవరు కమిషన్స్ కోసం ఒత్తిడి చేసినా ఊరుకోనని చంద్రబాబు పార్టీ లీడర్లకు కూడా వార్నింగ్ ఇచ్చారు.

# అల్లు అర్జున్ పై రేవంత్ రెడ్డి ఫైర్..

**ఇకపై బెనిఫిట్ షోలు, టికెట్ రేట్ల పెంపు ఉండదు**

**మహిళ మృతి చెందినా అల్లు అర్జున్ థియేటర్ నుంచి వెళ్లలేదు**

**బయటకు వచ్చిన తర్వాత కూడా కారు రూఫ్ టాప్ నుంచి చేతులు ఊపారు**



హైదరాబాద్: సినీ హీరో అల్లు అర్జున్ పై శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. అల్లు అర్జున్ మనిషేనా అని ప్రశ్నించిన రేవంత్... ప్రపంచంలో ఇలాంటి మనుషులు కూడా ఉంటారా? అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తొక్కిసలాటలో మహిళ చనిపోయిందని, థియేటర్ బయట పరిస్థితి బాగోలేదని, మీరు ఇక్కడ నుంచి వెంటనే వెళ్లిపోకపోతే పరిస్థితి అదుపుతప్పుతుందని డీసీపీ చెప్పినా... సినిమా చూసి వెళతానని అల్లు అర్జున్ చెప్పారని మండిపడ్డారు. మీరు వెళ్లకపోతే మిమ్మల్ని అరెస్ట్ చేయాల్సి వస్తుందని డీసీపీ హెచ్చరించి, ఆయనను బలవంతంగా కారులో ఎక్కించారని తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత కూడా అక్కడి నుంచి నేరుగా వెళ్లిపోకుండా... కారు రూఫ్ టాప్ నుంచి బయటకు వచ్చి, చేతులు ఊపుతూ వెళ్లాడని విమర్శించారు. అంత జరిగిన తర్వత కూడా చేతులు ఊపుతూ ఉన్నాడంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ఒక మహిళ మృతికి అల్లు అర్జున్ కారణమని చెప్పారు. ఇకపై సినిమాలకు బెనిఫిట్ షోలు వేసుకోవడానికి, టికెట్ రేట్లను పెంచుకోవడానికి అనుమతించబోమని రేవంత్ స్పష్టం చేశారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు బెనిఫిట్ షోలు కుదరవని, టికెట్ ధరల పెంపు ఉండదని అన్నారు.

## జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ములుగు డీఎస్పీ రవీందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్



ములుగు: ప్రతినిధి (భారత్ రిపోర్టర్):ఈ రోజు జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోనీ సెయింట్ అంతోనిస్ పాఠశాలల్లో ఎర్పాటు చేసిన గణిత దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథులుగా ములుగు డీఎస్పీ రవీందర్ ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పాల్గొన్నారుఈ



కార్యక్రమంలో మాట్లాడుతూ మన జీవితంలో చదువులతో పాటు ఆటల్లో రాణిస్తూ అలాగే పరిశోధనలు కూడా చేస్తూ ఉన్నతమైన స్థాయికి ఎదిగి మన కుటుంబానికి ,మనం చదువుకున్న పాఠశాలకు అలాగే సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారుగణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జన్మదినం రోజున జాతీయ గణిత దినోత్సవం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని వారు అన్నారుపాఠశాల విద్యార్థులు గణిత సూత్రాలు ఆధారంగా తయారు చేసిన పరికరాలను సందర్శించి విద్యార్థులను అభినందించారుఈ కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులకు పాఠశాల యాజమాన్యం శాలువా కప్పి సన్మానించారుఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## శభాష్, సీతక్క అంటూ సీతక్కకి రాష్ట్రపతి అభినందనలు.



ములుగు ప్రతినిధి(భారత్ రిపోర్టర్):గిరిజనుల సంక్షేమం కోసం తనతో ప్రత్యేక సమావేశాన్ని తు ఏర్పాటు చేసిన మంత్రి సీతక్క నాయకత్వాన్ని అభినందించిన రాష్ట్రపతి.ప్రజాసేవ అంటే పార్టీకి సంబంధించింది కాదు, ఐక్యతతో కలిసి పని చేసినప్పుడే ప్రజలకు సేవలు సకాలంలో అందుతాయని నిరూపించిన ఘనురాలు కోమంత్రి సీతక్క. పార్టీ ఏదైనా, పదవీ ఏదైనా, మనమంతా ఒకటే అంటూ.. గిరిజన ప్రజా ప్రతినిధులను ఏకం చేస్తూ, నేడు మంత్రి సీతక్క సమక్షంలో గిరి పుత్రుల అభివృద్ధి, మరియు వారి సమస్యలను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లడంలో



ప్రముఖ పాత్ర పోషించారు అమే. భారత రాష్ట్రపతి చేత శభాష్ సీతక్క అంటూ అభి నకాంగ్రెస్ ఫైర్ బ్రాండ్ మంత్రి సీతక్క చొరవతో, పార్టీలకు అతీతంగా మంత్రి సీతక్క ఆధ్వర్యంలో రాష్ట్రపతితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గిరిజన ఆదివాసి ప్రజల అభివృద్ధిపై రాష్ట్రపతి తో 15 నిమిషాల పాటు చర్చలు జరిగాయి. రాష్ట్రంలో ఎస్టీల పరిస్థితి,వారి సంక్షేమ అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాల వివరాలను రాష్ట్రపతికి నివేదించారు. తెలంగాణలోని ఎస్టీల అభివృద్ధి కోసం కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు వచ్చేలా ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్రపతిని కోరారు. గిరిజనుల గార్డియన్ గా వారి అభివృద్ధికి కేంద్రం నిధులు మంజూరు అయ్యేలా చూడాలని రాష్ట్రపతిని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తికి రాష్ట్రపతి సానుకూలంగా స్పందించారు. ఎస్టీల సంక్షేమం కోసం కేంద్రం నుంచి ఎన్ని నిధులు, ఎక్కడెక్కడ ఖర్చు చేస్తున్నారు, ఇంకా ఎన్ని నిధులు కావాల్సి ఉంది అన్న అంశాలపై ఎప్పటికప్పుడు ఎస్టీ ఎమ్మెల్యేలతో సమీక్షలు నిర్వహించి కేంద్రానికి నివేదిక అందజేయాలని మంత్రి సీతక్కను రాష్ట్రపతి ఆదేశించారు. రాష్ట్రంలో గిరిజనుల అవసరాలను బట్టి కేంద్రం నుంచి అదనంగా నిధులు మంజూరు చేయించేందుకు చొరవ చూపిస్తానని రాష్ట్రపతి హామీ ఇచ్చారు. గిరిజనుల సంక్షేమం కోసం తనతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసిన మంత్రి సీతక్కను అభినందించారు. తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన రాష్ట్రపతి కి కృతజ్ఞతలు తెలియజేశారు మంత్రి సీతక్క గిరిజన ప్రజాప్రతినిధులు.

## అర్ధనగ్న ప్రదర్శనతో సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన



ములుగు ప్రతినిధి(భారత్ రిపోర్టర్):ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె పన్నెండవ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శనివారం వినూత్నంగా అర్ధనగ్న ప్రదర్శన చేసి తమ సమస్యలు పరిష్కరించాలని తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆలోపు పే స్కేల్ ప్రభుత్వ ఉద్యోగుల వలె సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సమగ్ర శిక్షా ఉద్యోగులందరినీ విద్యాశాఖలో విలీనం చేయాలని, పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతీ ఉద్యోగికి జీవిత భీమా 10 లక్షలు, ఆరోగ్య భీమా 5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సం.లు నిండిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్ సమన్వయకర్తలు రాజేశ్వరి, స్వప్నలత, ప్రవీణ్, చిరంజీవి, దేవేందర్, వెంకటేశ్వర్లు, నీలంబాబు, సుబ్బారెడ్డి, రజిత, అనిత, కళ్యాణి, ఈశ్వరి, చందన, స్పెషల్ ఆఫీసర్లు భాగ్యలక్ష్మి, పుష్పనీల, అశ్విని, వెంకటలక్ష్మి, లలిత, ఉమాదేవి, ప్రతిభ, శాంత, విజయలక్ష్మి, రమణి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో నైపుణ్యత సాధించిన విజేతలకు మెడల్స్ అందజేసిన ట్రైనీ కలెక్టర్ గరీమ నరోల్ల

### జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి గోపాలం



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి(భారత్ రిపోర్టర్): తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 20న బాల బాలికలకు సీఎం కప్పు రోడ్డు స్పీడ్ సైకలింగ్ పోటీలను డివైస్ ఓ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో నిర్వహించిన సైకిల్ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 21న మక్తల్ మున్సిపాలిటీకార్యాలయంలోఐఏఎస్ ట్రైన్ ని కలెక్టర్ గరీమ నరోల్ల ద్వారా గెలుపొందిన సైకిలింగ్ రైడర్స్ కు మెడల్స్ ను అందజేయడం జరిగింది. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని, స్పోర్ట్స్ కోటాలో రెండు శాతం ఉద్యోగాలు లభిస్తాయని, వారిని ,నిర్వాహకులను ఆమె అభినందించారు.రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపికైన బాలికలు: శ్రావణి ,సాక్షిత,నందిని ,మల్లీశ్వరి ,లాస్య, గాయత్రి ,మేఘన ,దీప్తి, మాధురి, నిహారిక, జెస్సికా, చందన. బాలురు:- వినయ్ కుమార్, దర్శన్, రోహిత్, భరత్ కుమార్, హరికృష్ణ, బాబు ,పరశురాములు, మమ్మద్ పరహన్, అనిల్, వినయ్, అరవింద్, రమేష్ .రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన సైకలింగ్ రైడర్స్ డిసెంబర్ 27 నుండి 30 వరకు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం లో జరుగు రాష్ట్ర స్థాయి సైకిల్ క్రీడల్లోపాల్గొంటారనిబి.గోపాలం తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ట్రైని కలెక్టర్ గరీమ నరోళ్ళను కమిషనర్ భోగేశ్వరులను ఘనంగా సన్మానించారు .ట్రైని కలెక్టర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి గోపాలం ను,పీడీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ చంద్రకళ, పీడీలు విష్ణువర్ధన్ ,ఈశ్వర్,విద్యాసాగర్ ,రాకేష్, రమేష్ కుమార్, మీనా కుమారి, సౌమ్య, అమ్రేష్ దామోదర్, దీప ,నరేష్ ,వెంకట్ రాములు క్రీడాకారులు పాల్గొన్నారు.



## జిఎస్పీ రిలే నిరాహార దీక్షలు తాసిల్దార్ పూర్తి హామీతో దీక్షలు విరమణ..



వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్ ): వెంకటాపురం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో కొమరం భీమ్ కాలనీ ఆదివాసీలుసర్వే నెంబరు 27 లో 30సంవత్సరాలు గా సాగుచేస్తున్న భూమికోసం గత ఆరు రోజుల నుండివెంకటాపురం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలుచేపట్టటం జరిగింది. శనివారం వెంకటాపురం తాసిల్దారు ఆదివాసీల రిలే నిరాహార దీక్షలకు విచ్చేసికొమురం భీం కాలనీ ఆదివాసీలకు 2/1/2025నా పూర్తి సర్వే చేసి మీ భూమి మీకే అప్పగిస్తానని వెంకటాపురం తాసిల్దారు హామీ ఇవ్వడంతో దీక్షలు విరమించడం జరిగింది ఈ సందర్భంగా జి.ఎస్.పి రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర మాట్లాడుతూ ఫిఫ్త్ షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూములపై సర్వహక్కులు ఆదివాసీలకే ఉంటాయని ఆయన అన్నారు. కొమరం భీం కాలనీ ఆదివాసీలు గత 30సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమిని గిరిజనేతరులకి ఇవ్వాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నిరుపేదలైన ఆదివాసీలకు ఏజెన్సీలో సాగు చేసుకొనే హక్కులు లేవా అని అయన ప్రశ్నించారు .వెంకటాపురం మండల తాసిల్దారు హామీతో దీక్షలను విరమిస్తున్నమని లేని పక్షంలో మరల ఇదే సమస్యపై రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు.ఆదివాసీల కోసం అమర్ నిరాహార దీక్ష కూడా సిద్ధమని ఆయన హెచ్చరించారు. వెంకటాపురం మండల టౌన్ లో 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతర్లు అక్రమ బవులంతస్తులు నిర్వహిస్తున్నారని అయన అన్నారు.అక్రమ భవనం నిర్మిస్తున్న గిరిజనేతరులపై క్రిమినల్ కేసులు, 145 సెక్షన్ నమోదు చేయాలని అని ఈ సందర్భంగా కోరారు. రిలే నిరాహార దీక్షలు విరమణ కుమద్దతుగా ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోర్స నరసింహమూర్తి, ఏ ఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఉయిక శంకర్,జిఎస్పి ములుగు జిల్లా కమిటీ కోమ రంబీం కాలనీ ఆదివాసులు పాల్గొన్నారు.

## రెగ్యులరైజ్ చేయాలని కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల రాస్తారోకో చేయడానికి ప్రయత్నం అడ్డుకున్న పోలీసులు.



ములుగు ప్రతినిధి(భారత్ రిపోర్టర్):ములుగు కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని, రాత పరీక్ష రద్దు చేయాలని కోరుతూ వైద్య ఆరోగ్య ఉద్యోగుల జేఏసీ ఇచ్చిన 48 గంటల నిరసన పిలుపులో భాగంగా రాస్తా రోకో చేయడానికి హైవే రోడ్డు మీదకి వెళ్తున్న ఏ ఎన్ ఎం లను ములుగు పోలీసులు ఆధ్వర్యంలో అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బండారుపల్లి రోడ్డు మీద కాసేపు ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులకు ఆందోళనకారులకు మధ్య స్వల్ప తోపులాట జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ.. గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు తమని రెగ్యులర్ చేయాలని కోరడం న్యాయమైన కోరిక అన్నారు. గత ప్రభుత్వాలన్నీ కాంట్రాక్ట్ ఏఎన్ఎం లకు అన్యాయం చేస్తూనే వచ్చాయి, ప్రజా ప్రభుత్వం అని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్ట్ ఏఎన్ఎం ల రెగ్యులరైజేషన్పై దృష్టి పెడితే నిజమైన ప్రజా ప్రభుత్వం అవుతుందని అన్నారు. 25 సంవత్సరాల అనుభవం ఉన్నటువంటి వారికి మళ్లీ రాత పరీక్ష పెట్టాలనడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా పూర్ణ ఆలోచన చేసి రాత పరీక్ష రద్దుచేసి ఏఎన్ఎం లను యధావిధిగా రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జమున , సూర్యకాంతమ్మ, మంజుల, సుగుణావతి, అరుణ, సీత ,సునీత, సోమలక్ష్మి ,అనురాధ, లక్ష్మి, కౌసల్య, తిరుమల, చంద్రకళ, పుష్పలత ,గీత, కనక లక్ష్మి, సుశీల, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యం నుంచే సామాజిక స్పృహ అవసరం ....... కావలి డి.యస్.పి శ్రీధర్



కావలి ప్రతినిది (భారత్ రిపోర్టర్):విద్యార్థులకు బాల్యం నుంచే సామాజిక స్పృహ, వివిధ అంశాలపై సృజనాత్మకతను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని డి.యస్.పి శ్రీధర్ పేర్కొన్నారు.శనివారం ముసునూరు రెడ్ ఫీల్డ్ పాఠశాల లో విద్యార్థుల కోసం నిర్వహించిన కిడ్స్ ఫెయిర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు సమాజం ఉన్నత విలువలతో కొనసాగాలంటే బాల్యం నుంచే విద్యార్థులకు సామాజిక అంశాల పై అవగాహన ఏర్పాటు చేయాలని సూచించారు. నేడు యువతను ప్రక్క దారి పట్టించే అంశాలు ఎన్నో ఉన్నాయని వారిలో నైతిక విలువలు ఉంటేనే మంచి సమాజం వస్తుందని అన్నారు. కేవలం పుస్తకాలకు, తరగతి గదులకు విద్యార్దులను పరిమితం చేయకుండా ఇలాంటి కార్యక్రమాలు తరచూ ఏర్పాటు చేయాలని సూచించారు. ఇలాంటి వి ఏర్పాటు చేసిన రెడ్ ఫీల్డ్ కరస్పాండెంట్ సాయి అభినవ్, అకడమిక్ హెడ్ నిహారిక ను అభినందించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ఆయన సందర్శించి వారిని ప్రశ్నిస్తూ, అభినందించారు. కార్యక్రమం లో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులతల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా డి.యస్.పి శ్రీధర్ ను రెడ్ ఫీల్డ్ అకడమిక్ హెడ్ నిహారిక ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సత్కరించారు.

## వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని సందర్శించిన... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల్ రావు



వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్): మండల కేంద్రం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నిసందర్శించడం జరిగింది, వైద్యాధికారులుఫీల్డ్ స్టాఫ్ ఆశా కార్యకర్తలతో ప్రోగ్రామ్స్ మీద రివ్వు నిర్వర్తించడం జరిగింది,అన్ని ప్రోగ్రామ్స్ ఎక్కువ పర్సంటేజ్ తీసుకురావాలని వైద్య సిబ్బందికి ఆశ కార్యకర్తలకి ఆదేశించడం జరిగిందిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈరోజు డెలివరీ అయినబాలింతలను పరీక్షించడం జరిగింది ఫార్మసీ రూము ల్యాబ్ ని తనిఖీ చేయడం జరిగింది ఎక్రేస్ రూమ్వ్యాక్సిన్ రూమ్ వ్యాధుల పట్ల అపర మొత్తంగా ఉండాలని శీతాకాలంలో వచ్చే. దగ్గు. జలుబు. ఆస్మా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చలికాలం సెట్టర్స్ ఒంటినిండా దుస్తులు వాడాలని తెలియపరచడం జరిగింది.ప్రాథమిక ఆరోగ్యానికి కేంద్రానికి మొట్టమొదటగా విచ్చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారివైద్య అధికారులు, వైద్య సిబ్బంది బొకే అందజేయడం జరిగింది శాలవా తో సన్మానించడం జరిగింది ఆశా కార్యకర్తలు కూడా జిల్లా అధికారికిశాలవా తో సన్మానించడం జరిగిందిఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగోపాల్ రావు, వైద్యాధికారి మనోహర్ హెల్త్ ఎడ్యుకేటర్ సంపత్, వాజేడు వైద్యాధికారికొమరం మహేందర్, మధుకర్,యెహిత, గ్యానస, హెల్త్ సూపర్వైజర్స్. వెంకటరమణ. కోటిరెడ్డి. ఏఎన్ఎం నాగేంద్ర కుమారి.సత్య నాగవేణి. లలిత కుమారి. రాజేశ్వరి. ఛాయదేవికన్యాకుమారి. వెంకటేశ్వర్లు. స్టాఫ్ నర్సులు. ఎల్ టి గారు. ఫార్మ సిస్టర్స్. ఎక్స్టెరిటేషన్ వైద్య సిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది



## గుర్లపల్లి లో భారీ అగ్ని ప్రమాదం నగదు విలువైన ఆభరణాలు దగ్ధం



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి(భారత్ రిపోర్టర్): నారాయణపేట జిల్లా మక్తల్ మండలం లోని గుర్లపల్లి గ్రామంలో శనివారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగినది ఈ ప్రమాదంలో రెండు పూరి గుడిసెలు పూర్తిగా ఖాళీ బూడిద అయినవి వివరాల్లోకెళ్తే గొల్లపల్లి గ్రామానికి చెందిన మొగిలిలప్ప, సందప్ప, లు అన్నదమ్ములు వారి కుటుంబం అందరూ మక్తల్ లో వెలిసినటువంటి శ్రీ పడమటి ఆంజనేయస్వామి కి దాసంగం పెట్టి ముక్కులు చెల్లించుకోవడానికి ఉదయం ఇళ్లకు తాళాలు వేసి వచ్చారు మధ్యాహ్నం వారి పూరి గుడిసెలు కాలిపోతున్నాయని సమాచారం ఇచ్చారు వారు హుటాహుటిన గ్రామానికి వెళ్లి చూసే లోపే ఇరువురి పూరి గుడిసెలో ఖాళీ బూడిద అయినవి ఇంట్లో దాచుకున్న ఐదు లక్షలు, ఒక తులం బంగారు, 60 తులాల వెండి, నిత్యవసర సరుకులు వంట పాత్రలు కాలి బూడిద అయినవి సందప్ప కు చెందిన మేకలను అమ్మగా రెండు లక్షల అరవై వేలు నగదు ట్రంకు పెట్టెలో పెట్టిన నోట్ల కట్టలు కాలి బూడిద అయినవి మొగిలప్ప గుడిసెలో రెండు లక్షల పదివేలు, ఒక తులం బంగారు, 60 తలాల వెండి కాలి బూడిదైనాయి ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మాజీ జెడ్పిటిసి గవినోల లక్ష్మారెడ్డి ఇతర నాయకులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు వారి నుండి వివరాలను తెలుసుకొని మక్తల్ తాసిల్దార్ సతీష్ కుమార్ కు, పోలీస్ శాఖ సిఐ చంద్రశేఖర్ కు జరిగిన ప్రమాదం గురించి తెలియజేశారు ఈ విషయాన్ని స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరికి తెలుపగా బాధితులను చరవాణిలో జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో ప్రభుత్వము నుండి ఆదుకుంటామని వారికి భరోసా కల్పించారు


## .మడకశిర సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం... ఆగి ఉన్న లారీని ఢీకొన్న టిటి వాహనం...

### అక్కడికక్కడే నలుగురు మృతి....

### మిగిలిన క్షతగాత్రులను హిందూపురం, తుమకూరు,బెంగళూరుకు, తరలింపు,



మడకశిర. (భారత్ రిపోర్టర్): ఓకే కుటుంబానికి చెందిన బంధుమిత్రులు అక్కాచెల్లెళ్లు తల్లి కుమారులు ఇలా అందరూ కలిసి ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంతో తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి దైవ దర్శనానికి వెళ్లి దర్శనం ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఇంకో అరగంట లోపు ఇళ్లకు చేరుకుంటామని వారు అనుకొన్న కలల్ని మృత్యువు రూపంలో వెంటాడి చిన్నాభిన్నం చేసి అక్కడికక్కడే నలుగురిని చిదిమేసి క్షణాల్లోనే నలుగురి ప్రాణాలు గాలిలో కలిసిపోయి వారు తిరిగిరాని లోకానికి వెళ్లిన సంఘటన శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం కే ఎన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలకు వెళితే






గుడిబండ మండలం కే ఎన్ పల్లి గ్రామానికి చెందిన ప్రేమకుమారి ఆమె కుమారుడు అతర్వ, రత్నమ్మ, కెంపన్న,కేంచమ్మ, గీత లక్ష్మి, సుజాతమ్మ,గిరిజమ్మ, నాగమణి,ఉష,అమ్మజమ్మ, శ్రీదేవి,శ్వేత,మొత్తం 13 మంది,వీరందరూ కలిసి టిటి వాహనంలో ఈనెల 19 వ తేదీన గురువారం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి దేవాలయానికి దైవ దర్శన కోసం వెళ్లారు శుక్రవారం సాయంత్రం కల్లా దైవదర్శనా న్ని ముగించుకొని అదే రోజు సాయంత్రం తిరుమల తిరుపతి నీ వదిలి తమ స్వగ్రామమైన కే ఎన్ పల్లి గ్రామానికి వస్తుండగా మడకశిర మండలం బుల్లసముద్రం గ్రామం సమీపంలో శనివారం తెల్లవారుజామున రోడ్డు ప్రక్కన నిలిచి ఉన్న ఓ లారీని టీటీ వాహనం బలంగా ఢీకొనడంతో అందులో ప్రయాణిస్తున్న ప్రేమకుమారి (30) ఆమె కుమారుడు అతర్వ (4) వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మనోజ్ (32) రత్నమ్మ (68) అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే పోలీసులకు మృతుల బంధువులకు సమాచారం అందించగా మడకశిర పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మృతి చెందిన వారిని మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం మిగిలిన క్షతగాత్రులను హిందూపురం, కర్ణాటక రాష్ట్రం తుముకూరు, బెంగళూరుకు,తరలించి వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. అందులో కూడా కొంతమందికి కాళ్లు చేతులు విరిగి తీవ్ర గాయాలు కాగా సుజాత మరో మహిళ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది..సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ.. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన....శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గం బుల్లసముద్రం గ్రామం సమీపంలో శనివారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన స్థలాన్ని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ రత్నం పరిశీలించారు.ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురు మృతదేహాలను మడకశిర ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం కోసం ఉంచిన శవాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దైవ దర్శనానికి వెళ్లి తిరుగు ప్రయాణంలో ఇలాంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరమని ఆమె తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రులకు వైద్యులు మెరుగైన వైద్యం అందించి వారిని త్వరలోనే కోలుకునే విధంగా చూడాలని ఆమె వైద్యులకు సూచించారు. ఈమె వెంట పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు మడకశిర సిఐ రాజకుమార్, రాగి రామయ్య. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## కృష్ణవేణి ఉన్నత పాఠశాల లో శ్రీనివాస రామానుజన్ జయంతి,జాతీయ గణిత దినోత్సవ వేడుకలు



షాద్ నగర్ (భారత్ రిపోర్టర్):రంగారెడ్డి జిల్లా,షాద్ నగర్ పట్టణంలోని కృష్ణవేణి ఉన్నత పాఠశాల భాగ్యనగర్ కాలనీలో శనివారం నా శ్రీనివాస రామానుజన్ జయంతి , జాతీయ గణిత దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణలో గణితదినోత్సవ వేడుకలను నిర్వహించుకు న్నారు.ఇందులో భాగంగా విద్యార్థులు ఎంతో ఉత్సా హంగా పాల్గొని గణితానికి సంబంధించిన నమూనాలు ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ గణితం యొక్క ప్రాముఖ్యత వివరించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గణితం ఒక లైఫ్ స్కిల్.గణితం అనేది తర్కాన్ని వర్తింపజేయ డం ద్వారా వివిధ సమస్యలను పరిష్కరించడం.విద్యార్థిగా, ఇది మీ తార్కిక నైపుణ్యాలను మెరుగుపరచడం ద్వారా విభిన్న సమస్యలను అర్థం చేసుకోవడంలో మరియు పరిష్కరించడంలో మీకుసహా యపడుతుంది. గణిత సమస్య లను పరిష్కరించడం అనేది మీ దినచర్యలో మీరు చేయగలిగే అత్యుత్తమ మెదడు వ్యాయా మాలలో ఒకటి. అని తెలియ పరచారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల గణిత ఉపాధ్యాయులను సన్మా నించారు.

## పాడి కౌశిక్ రెడ్డి కి హృదయ పూర్వక జన్మదిన శుభా కాంక్షలు



షాద్ నగర్ (భారత్ రిపోర్టర్):షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ శ్రీ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన భారత రాష్ట్ర సమితి యువ నాయకులుతెలంగాణ రాష్ట్ర బీసీకార్యదర్శి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం,జి.విజయ కుమార్

## అయ్యప్ప స్వాములకు అన్నదాన వితరణ







షాద్ నగర్ (భారత్ రిపోర్టర్):షాద్ నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి అయ్యప్ప గీతా మందిరంలో అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా పూజా కార్యక్రమాల అనంతరం దాత శ్రీ మల్చలం మేఘన మురళీ దంపతులు మరియు శ్రీ బోయపాటి సుగుణ సాంబ శివ దంపతులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.అంతకుముందు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమా లు జరిగాయి.ఈ కార్యక్రమానికి అన్నదాత కుటుంబ సభ్యులతో నెల్లిశ్రీవర్ధన్రెడ్డి,అందెబాబయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం,రఘుమా రెడ్డి,ముత్యాలు, మరియు శ్రీ శివమారుతి గీతా అయ్యప్ప మందిరం అధ్యక్షులు లష్కర్ ఆంజనేయులు,ప్రధాన కార్య దర్శి రేటికల్ నందీశ్వర్ స్వామి,కోశాధికారి దాస క్రిష్ణయ్య,వెంకట్రాంరెడ్డి స్వామి, వీరేష్ స్వామి,జైహింద్ రెడ్డి స్వామి,కోటిలింగంస్వామి,వెంకటేష్ స్వామి,తదితర అయ్యప్ప భక్తులు,స్వాములు కార్యక్ర మంలో పాల్గొన్నారు. ?

### స్వాములకు ఇరుముడులు ..

ఈ సందర్భంగా ఆలయంలో అయ్యప్ప స్వాములకు ఇరుముడులు కట్టడం జరిగింది.శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దర్శనానికి ప్రయాణించేలా శ్రీశ్రీశ్రీ గిరీష్ సతీషన్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించా రు,స్వాములు లింగాల రఘు నాగ్ గౌడ్ స్వామి,పురుషోత్తం స్వామి, కళ్యాణ్ స్వామి,గంగా రాంస్వామి,తదితరులు శబరిమలకు ప్రయాణమ య్యారు.

## కాకతీయ హై స్కూల్ అన్వల్ డే ప్రోగ్రాంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్



షాద్ నగర్ (భారత్ రిపోర్టర్):షాద్ నగర్ భాగ్యనగర్ కాలనీ కాకతీయ హై స్కూల్ టౌన్ గ్రీన్ పార్క్ గార్డెన్ లో కాకతీయ హై స్కూల్ అన్వల్ డే సెలబ్రేషన్ ప్రోగ్రాంలో పాల్గొన్న షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, విద్యార్థులు చదువును బలవంతంగా భావించకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవా లని మున్సిపల్ చైర్మన్ కొందూ టి నరేందర్ అన్నారు.విద్యార్థులు విద్యార్థి దశనుండే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళి కలు రచించుకొని ముందుకు సాగాలని గమ్యం చేరే సమ యంలో కాంపిటేటివ్ పరీక్షల్లో ఒడిదొడుకులు సహజమని ఒత్తిళ్లకు లోనవ్వకుండా ఒడిదదుకులు తట్టుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మంచి పేరు తీసుకురావాలని సూచించా రు.క్రమశిక్షణతో చదువుకుని లక్ష్యసాధనకు శ్రమించాల న్నారు.ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యసాధన దిశగా ముందుకు వెళితే అనుకున్నది సాధించ వచ్చు నన్నారు.విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాల ను నెరవేర్చే విధంగా బాగా చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి గారు ఉన్నత చదువులు చదివి గౌర్నమెంట్ జాబ్ ఎంపిక అయ్యి ఉండి కూడా విద్యార్థులకు విద్యాబోధన చేయాలనే ఆకాంక్షతో బాలబాలికలకు మంచి విద్యను అందించి గొప్ప వాళ్ళను చేయాలనే సంకల్పంతో కాకతీయ స్కూల్ పెట్టి చిన్నారులకు విద్యాభ్యాసం చేస్తునందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వాతి గారికి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిన్నారులు ఆర్మీ జవాన్ ల వేశాధారణలో చేసిన నృత్యం అందరినీ కంట తడి పెట్టించింది.ఇటీవలే మృతి చెందిన ఆర్మీ జవాన్ చంద్రశేఖర్ ముదిరాజ్సతీమణిసన్మానించా రు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, కార్య క్రమంలో టీవీ రంగయ్య , కౌన్సిలర్ ప్రేమలత యుగంధర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు......

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి.

గుడిబండ.(భారత్ రిపోర్టర్):మండల పరిధిలోని బ్యాటీ పల్లి గ్రామానికి చెందిన గిరీష్ (31) అనే వ్యక్తి



ఉరివేసుకొని తన ఇంటిలో ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. మృతుడు గిరీష్ కుటుంబ సభ్యులు ఏఎస్ఐ చంద్రశేఖర్ అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.గిరీష్ తాగుడుకు బానిసై భార్య పిల్లలతో సరిగా కాపురం చేయక రోజు వారితో గొడవ పడుతుండేవాడని గత మూడు రోజుల క్రితం మద్యం తాగడానికి భార్య రమ్యను డబ్బులు అడుగగా ఆమె డబ్బులు ఇవ్వనందుకు ఆమెతో గొడవపడి శుక్రవారం రాత్రి తన సొంత ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారు తెలిపారు. మృతుడు గిరీష్ తల్లి పద్మక్క ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుడిబండ ఏఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నియోజకవర్గ దివ్యాంగులు సద్వినియోగం చేసుకోండి

చిన్నంబావి మండలం(భారత్ రిపోర్టర్):చెయ్యి లేని నిరుపేద దివ్యాంగులకు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ శాఖ ఆధ్వర్యంలో జనవరి నెలలో హైదరాబాదులో బ్యాటరీ తో పని చేసే ప్రోస్తటిక్ హ్యాండ్ ను ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా కొల్లాపూర్ నియోజకవర్గంలో ఉన్న దివ్యాంగులు అర్హత కలిగిన వారు నేరుగా రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయం (మంత్రి జూపల్లి క్యాంప్ కార్యాలయం)కు వచ్చి ఈనెల 23.24 వ తేదీలలో పేర్లు నమోదు చేసుకోగలరు.కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో ఉన్నటువంటి దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.వివరాలకు 9177050558 ను సంప్రదించగలరు.

## పారేవుల ప్రాథమిక పాఠశాలకు డ్రమ్స్ వితరణ.



మక్తల్ నియోజకవర్గం ప్రతినిధి (భారత్ రిపోర్టర్):నారాయణపేట జిల్లా, మక్తల్ మండలంలోని పారేవుల గ్రామంలో శనివారం ప్రాథమిక పాఠశాలకు డ్రమ్స్ వితరణ చేశారు. అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు గ్రామ పెద్దల సమక్షంలో డ్రమ్స్, ఇతర వస్తువులు వితరణ చేశారు. తమ చదివిన పాఠశాలకు ప్రతిరోజు ప్రార్థన సమయంలో ఉపయోగపడే విధంగా డ్రమ్స్, ఇతర వస్తువులను అందించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీపాద, రవీందర్ రెడ్డి, మణివర్ధన్, వెంకటప్ప, లింగన్న, రాజు, అంజి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## సుబ్బరత్నమ్మ జ్ఞాపకార్థందివ్యాంగుడికి వీల్ చైర్ వితరణ....



కావలి ప్రతినిది(భారత్ రిపోర్టర్): రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎం వి ఎన్ ప్రసాద రావు వారి తల్లి గారైన కీ శే సుబరత్నమ్మ జ్ఞాపకార్థంగా ముసునూరు ఇందిరమ్మ కాలనీలో అద్దె ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్న దివ్యాంగుడు చిట్టేటి.సురేస్ కి 12 వేల రూపాయలు విలువ కల్గిన వీల్ చైర్నిశనివారం వితరణ చేయడం జరిగిందనీ సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగాసంస్థ గౌరవసభ్యులుఖాదర్ భాషా మాట్లాడుతూ రత్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు ఎం వి ఎన్ ప్రసాద రావు వారి తల్లి సుబరత్నమ్మ జ్ఞాపకార్థంగా ప్రమాదంలో వెన్నుముక విరిగి మంచానికే పరిమితమైన సురేష్ కి వీల్ చైర్ అందజేయడం సంతోషంగా ఉందని తెలిపారు. సురేష్ పడుతున్న ఇబ్బందులు గుర్తించి అతని స్నేహితుడు పిడుగు. వెంకటేశ్వర్లు సంయుక్త సేవా సంస్థ సురేంద్రకు తెలియ డంతో వెంటనే స్పందించిన సురేంద్ర ఎం వి ఎన్ ప్రసాద రావు సహాయంతో వీల్ చైర్ అందజేయడం జరిగిందని తెలిపారు.

## నూతనంగా మంజూరైనా కొత్త మంచినీటి పైపులైన్ పనులను పర్యవేక్షించిన:8వ. వార్డ్ కౌన్సిలర్ శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):నూతనంగా మంజూరైనా కొత్త మంచినీటి పైపులైన్ పనులను 8వ. వార్డ్ లోని వడ్డెగేరి,శ్రీకృష్ణ నగర్ కాలనీ లో ప్రజలు మంచినీటి సౌకర్యం లేక చాలా తీవ్రంగా ఇబ్బందులు పడుచున్నారని గమనించిన కౌన్సిలర్ ఈ సమస్యను మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు దృష్టికి తీసుకెళ్లి వెంటనే నూతన కొత్త పైప్ లైన్ పనులను మంజూరి చేయించి అట్టి పనులను వెంటనే పూర్తి చేయించారు ఆ కాలనిలోని ప్రజల మంచినీటి సమస్యను పరిష్కరించారు కౌన్సిలర్ శ్రీ లక్ష్మీ వేణుగోపాల్ యాదవ్ అలాగే ప్రతి ఒక్కరికి మంచినీటి సౌకర్యాన్ని కల్పించేలా చర్యలు తీసుకుంటామని వారు తెలియజేశారు.ఇట్టి పనులకు సహకరించిన మంత్రి జూపల్లి కృష్ణారావుకి కొల్లాపూర్ మున్సిపల్ ఛైర్పర్సన్ మేకల రమ్య, నాగరాజు కి మరియు 8వ వార్డు కౌన్సిలర్ శ్రీలక్ష్మి వేణుగోపాల్ యాదవ్ కి కాలనీ వాసులు ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు.

## : విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్




మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి(భారత్ రిపోర్టర్):వనపర్తి జిల్లా కేంద్రానికి సమీపంలో ఉన్న రేడియంట్ హైస్కూల్ విద్యార్థి మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. శనివారం ఆత్మకూరు పట్టణంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ, వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్ద మారు గ్రామానికి చెందిన భాస్కరరావు కుమారుడు హరీష్ రావు వనపర్తి జిల్లా సమీపంలోని తిరుమలయ్య గుట్ట దగ్గర ఉన్న రేడియంట్ హైస్కూల్ లో 9వ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం పాఠశాల సమీపంలోని మన్యం అనే రైతు తన వేరుశనగ పంటకు కంచెను ఏర్పాటు చేశారు. ఈ కంచకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంతో అది తెలియని విద్యార్థి విద్యుత్ షాక్ కు గురై అక్కడక్కడే మృతి చెందాడు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి చనిపోయినట్లు ఆయన ఆరోపించారు.సంఘటన తరువాత పాఠశాల యాజమాన్యం అక్కడి నుండి పరారు కావడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులపై యాజమాన్యం పర్యవేక్షణ లేకపోవడం తోనే ఇలా సంఘటన జరిగిందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తూ ప్రైవేటు పాఠశాల నడపడం నేరమన్నారు. పాఠశాల యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేసి పాఠశాల గుర్తింపును రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్న యాజమాన్యం సభ్యులను సస్పెండ్ చేయాలన్నారు. మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 20 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని..ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మ హేష్ కార్యదర్శి యూనిస్ పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులను రా ష్ట ప్రభుత్వం రెగ్యుల రైజ్ చే యాలి. -బీజేపీ నేత నాగురావు నామా జి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి,(భారత్ రిపోర్టర్): గత పది రో జులుగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని




మున్సిపల్ పార్క్ ధర్నా సెంటర్లో సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శిబిరాన్ని నేడు బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి, బీజేపీ జి ల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ప్ర ధాన కార్యదర్శిరఘురామయ్య గౌడ్,రఘువీర్ యాదవ్, వెంక ట్రాములు, కెంచి శ్రీనివాసులు, టీ డీ పీ నేత ఓంప్రకాష్ లు వా రికి సంఘీ భావాన్ని తెలిపారు. ఈ సందర్భం గా బిజెపి రాష్ట్ర నేత నాగురావు నామాజీ మా ట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యు ల రైజ్ చేసే విధానంలో రాష్ట్ర ప్రభుత్వాల కి పూర్తి స్వేచ్ఛ ని చ్చాయని, కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు స మ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యో గులను రెగ్యులరైజ్ చేయాలని అంతవరకు వారికి పే స్కేల్ అ మలు చేయాలని అలాగే ఈ క స్తూర్బా పాఠశాల లో బడుగు బలహీన వర్గాల పిల్లలు, అనా ధ పిల్లలు చదువు కుంటారని ఉద్యోగుల ఉద్యమంతో విద్యా ర్థినిలు గత కొన్ని రోజులుగా చ దువుకు దూరం అయ్యారని,ఆ పిల్లలకు చదువు అందేవిధంగా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వా నిదే కావున సమ్మెలోఉన్నసమ గ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసే విషయంలో తొందరగాఒక నిర్ణయం తీసుకోవాలనికోరారుబీ జే పీ నారాయణపేట జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులుమాట్లా డుతూ..సమగ్ర శిక్ష ఉద్యోగులు చాలీచాలని జీతాలతోవిధులు నిర్వహిస్తున్నారని, వారు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కా వున ప్రభుత్వం వారి డిమాం డ్ల ను సమీక్షించి వారిని రెగ్యు లరైజ్ చేయాలని కోరారు.అలా గే ఇన్నిరోజులుగా వాళు ృసమ్మె చేస్తున్న పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందనిఆయన అ న్నారు. పదవరోజు సమ్మెలో ఉ న్న ఉద్యోగులకు అయ్యవారిప ల్లి మాజీ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి మధ్యాహ్న భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పెద్దమొ త్తంలో పాల్గొన్నారు.

## ధ్యానం,యోగా తో మానసిక శారీరక ఆరోగ్యం -ఆర్ ఎస్ ఐ శివ శంకర్

### -శారీరకంగా మానసికంగా ఆ రోగ్యంగా ఉన్నప్పుడు మాత్ర మే విధులు సక్రమంగా నిర్వ హించగలం.
### -మనస్సు ప్రశాంతత గురించి ధ్యానం యోగా చేస్తూఉండాలి.
### -ధ్యానం, యోగ దైనందిన జీవి తంలో భాగం చేసుకోవాలి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (భారత్ రిపోర్టర్):ప్రపంచ ధ్యా న దినోత్సవం సందర్భంగా నా



రాయణపేట జిల్లా పోలీస్ పరే డ్ మైదానంలో ఆర్ముడు రిజర్వ్ పోలీసుల కు ధ్యానం కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్ఎస్ ఐ శివ శంకర్ మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీగా ఉండే అధి కారులు, సిబ్బంది నిత్యం ధ్యా నం, యోగా సాధన తో తమ ఆరోగ్యం పై పట్టు సాధించ వ చ్చు అన్నారు. ధ్యానం చేయ డం వల్ల శారీరకంగా మానసి కంగా ప్రశాంత తా లభిస్తుంద ని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే వి ధులు సక్రమంగా నిర్వర్తించగలమని తెలిపారు.కావున ధ్యా నాన్ని యోగాన్ని దైనందిన జీ వితంలో భాగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాని కి ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆర్గనైజర్ గద్దె అంజనేయులు మాట్లాడు తూ.మనమందరం కలిసి కట్టు గా జీవితాలను మార్చుదాంఅ ని ప్రతి ఒక్కరూ ప్రతి రోజు ధ్యా నం, యోగ, చేయాలని ధ్యానం చేయడం వల్ల కలిగేఉపయోగా



ల గురించి, ధ్యానం ఏ విధంగా చేయాలి,ఎప్పుడు చేయాలి,ని యమ నిబంధన లు తదితర అంశాల గురించిఅధికారులకు సిబ్బంది కి అవగాహన కల్పిం చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసులు, పతాంజలి యోగ సమితి స భ్యులు,తది తరులు పాల్గొన్నా రు.

## అరుదైన ఘనత సాధించిన ప్రొఫెసర్ సత్య భాస్కర్ రెడ్డి.

### -వ్యాయామ విద్యలో నారాయ ణపేటకు చెందిన సత్యభాస్కర్ రెడ్డి అరుదైన ఘనత సాధించా రు.




నారాయణపేట జిల్లా ప్రతినిధి, (భారత్ రిపోర్టర్):ఆంధ్రప్రదేశ్ కుసంబంధించివ్యా యామ విద్యలో మొట్ట మొద టి గా ప్రొఫెసర్ పట్టాపొందారు. ఈయన గతం లో నారాయణ పేట సూర్యలక్ష్మి డిగ్రీ కళాశాల లో వ్యాయామ దర్శకులుగా ప నిచేసే పాలమూరు ఎన్ వి ఎస్ డిగ్రీ, పీజీ కళాశాలకు బదిలీ పై వెళ్లారు. శనివారము ఉదయ ము స్థానిక చిట్టెం నర్సిరెడ్డి మె మోరియల్ డిగ్రీ కళాశాలకు రా వడంతో స్నేహితులు, విద్యార్థు లు, క్రీడాకారులు మిఠాయిలు తినిపించి, శాలువాతో ఘనం గా సన్మానించారు. ఈ కార్యక్ర మంలో ఫిజిక్స్ డిపార్ట్మెంట్ నా రాయణ గౌడ్, పెటా టీ ఎస్ జి ల్లా అధ్యక్షులు వెంకటప్ప,వ్యా యామదర్శకులు కతలప్ప,మౌ లాలి, చక్రవర్తి, నవీన్, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## : రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని -చీఫ్ లీగల్ ఎయిడ్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు.




నారాయణపేట జిల్లా ప్రతినిధి,(భారత్ రిపోర్టర్):శనివారం నా రాయణపేట జిల్లా న్యాయ సే వా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం కొత్తప ల్లి మండలం గుండు మాల్,భ క్తిమళ్ళ, బోగారం, భూనీడు గ్రా మాల రైతు వేదికలలో అవగా హన సదస్సులునిర్వహించారు ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ..ప్రభుత్వ పథకా లను సద్వినియోగం చేసుకోవా లన్నారు. ముఖ్యం గా రైతులు నాలుగు చట్టాల గురించి తెలు సుకోవాలని వివరించారు.ఉచి త సలహాల కోసం 15100 కుఫోన్ చేసితెలుసుకోవాలన్నారు ఎస్సీ,ఎస్టీ, బిసి, వారు మూడు లక్షల లోపు ఆదాయంఉన్నవా రు ఉచితం గా న్యాయ సహా యం పొందవచ్చు అన్నారు. పేదరిక నిర్మూలన సామాజిక భద్రత సంక్షేమ పథకాలు కొర క ు ప్రజల లో చైతన్యం కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఆ నంద్, అర్చన,ఏ ఈ ఓ నరేంద్ర, రేష్మ, హర్షవర్ధన్, నరేష్, చంద్ర శేఖర్,తదితరులుపాల్గొన్నారు.

## డోలి రహితం లక్ష్యం గా పనిచేస్తాం గిరిజనులకు కష్టాలు, నష్టాలలో తోడుంటాను

### 105 కోట్లు రూపాయలతో 19రోడ్డు పనులకు శంఖుస్థాపన
### 2869 కోట్లు రూపాయలతో రోడ్లు నిర్మిస్తాం
### రోడ్లు నిర్మాణానికి జనవరి లో మరో 250 కోట్లు విడుదల
### జిల్లా ను గంజాయి రహితం చేయడమే లక్ష్యం
### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్



అనంతగి ప్రతినిధి(భారత్ రిపోర్టర్): రాష్ట్రంలో డోలి మోతలు అనేవి లేకుండా ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు నిర్మిస్తామని ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీ రాజ్, గ్రామీనాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, పర్యావరణ, అటవీ శాఖల మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ తెలియజేశారు. శనివారం అనంతగిరి మండలం పెనుకోట గ్రామపంచాయతీ బల్లగరువు గ్రామంలో పర్యటించి రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 90 శాతం గిరిజన గ్రామాలని పీఎం జన్ మాన్ కార్యక్రమం ద్వారా వందమంది కంటే ఎక్కువ జనాభా కలిగిన ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు. 70 సంవత్సరాల గత ప్రభుత్వాల పాలనలో ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సమక్షంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తో మాట్లాడి రోడ్డు వేయుటకు 250 మంది జనాభా పరిమితి నిబంధన ను సవరించి వందమంది జనాభా కు మార్చడం అయినదని తెలిపారు. ఈరోజు శంకుస్థాపన చేసిన 19 రోడ్డు పనులు పూర్తి అయితే 4500 మంది జనాభా ప్రయోజనం పొందుతారని తెలిపారు. 2869 కోట్ల రూపాయలతో దశలవారీగా ప్రతి గ్రామానికి నిర్మిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల కష్టాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, తాగునీటి ఇబ్బందులు పరిష్కరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులలో మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తామని అందుకుగాను ఈ ప్రాంతంలో ప్రకృతి సిద్ధంగా పండించే కాఫీ, సిరి ధాన్యాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తామని, టూరిజం అభివృద్ధి చేస్తామని, గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. జిల్లాలో గంజాయి సాగును పూర్తిగా అరికట్టాలని, ప్రత్యామ్నాయ పంటలు వేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాలని తెలిపారు. రాష్ట్రం బాగుకోసం పనిచేయడం జరుగుతుందని, అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. గంజాయిని పూర్తిగా అరికట్టాలని, దానివల్ల యువతలో నేత ప్రవృత్తి పెరుగుతుందని, స్వచ్ఛ సంకల్పంతో యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. ప్రజల కోరిక మేరకు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అడవి ప్రాంతంలో ఇండ్లు పట్టాలు మంజూరు చేయుటకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అదాలత్ ఏర్పాటు చేసి పట్టాలు మంజూరు చేస్తామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న దాని కంటే అదనపు నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు. వందమంది కంటే తక్కువ జనాభా గల గ్రామాల్లో కూడా రోడ్లు వేయుటకు చర్యలు తీసుకుంటామన్నారు. జీవో నెంబర్ 3 గూర్చి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, అభివృద్ధికి తోడ్పడు అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముందుగా గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం వేదిక వద్ద వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఎస్పీ అమిత్ భర్దార్ ఐటీడీఏ పీఓ వి.అభిషేక్ జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జే అభిషేక్ గౌడ్ సబ్ కలెక్టర్ సౌర్యమాన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బసవన పల్లిలో ఘనంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..





అమరాపురం. (భారత్ రిపోర్టర్):అమరా పురం మండలంలోని బసవనపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, సర్పంచ్ భాగ్యమ్మ,ఎంపిటిసి నరసింహమూర్తి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్ని జరుపుకున్నారు. బస్టాండులో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు అనంతరం వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక శని మహాత్ముని స్వామి దేవాలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించి జగన్మోహన్ రెడ్డి ఆయన సతీమణి భారతి,ఆయన పిల్లల నిండు నూరేళ్ల పాటు ఆయురారోగ్యాలతో జీవించాలని వారు ఆ దేవుని ప్రార్థించారు. అనంతరం బసవనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదేవిధంగా స్థానిక ప్రైవేట్ బృందావన్ పాఠశాలలో 4, 5 ,వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థులకు వైయస్సార్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామస్తులు సర్పంచ్ భాగ్యమ్మ ఎంపీటీసీ నరసింహమూర్తి, నాయకులు కలిసి దాదాపు 50 మంది విద్యార్థులకు అట్టలు, పెన్నులు,స్కెళ్ళు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ నరసింహమూర్తి మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు బాగా చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని సాధించాలని పాఠశాలకు పంపిన తల్లిదండ్రులకు,పాఠాలు చెప్పిన గురువులకు బసవనపల్లి పాఠశాలకు మంచి పేరు తేవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. వైఎస్ఆర్ పార్టీ యూత్ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ప్రథమ స్థానంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తమ అసోసియేషన్ తరపున 5 000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శివకుమార్ , వైఎస్ఆర్సిపి నాయకులు సర్పంచ్ భాగ్యమ్మ మరిది నరసింహప్ప,స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అదేవిధంగా స్థానిక ప్రైవేట్ బృందావన్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి,రంగమ్మ,వైఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# మిగులు భూముల సమస్యలు పరిష్కరించాలి



వెలేరుపాడు (భారత్ రిపోర్టర్):వెలేరుపాడు మండలంలోని నార్లవరం పంచాయతీ, కొత్తూరు గ్రామ రెవెన్యూ సదస్సులో స్థానిక తాసిల్దార్ కు వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజలు రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రాష్ట్రానికి జీవనాడైనా పోలవరం ప్రాజెక్టు లో మాకు ఉన్నటువంటి భూములు కోల్పోయాం, అని ప్రభుత్వం భూసేకరణ విషయంలో తప్పుడు కాంటూరు లెక్కల తో ప్రభుత్వం వారికి అవసరమైనంత మేరకే సేకరించి మిగతా భూములను వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. 2022 సంవత్సరం లో వచ్చిన గోదావరి వరదల్లో మిగిలిన భూములు మునిగాయని తెలిపారు. ఏళ్ల తరబడి సాగు చేసుకుంటున్న టువంటి, పట్టా పోడు ఇతర భూములకు ఎటువంటి పరిహారం ఇవ్వకుండా, ప్రభుత్వం నుండి వచ్చే రాయితులు గానిసబ్సిడీలు ఇవ్వకుండా విస్మరించడం తగదని పేర్కొన్నారు. మిగులు భూముల విషయంలో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగులు భూములను, పోడు భూములు సర్వే చేసి పునరావాస కాలనీలు చూపెట్టిన చోట భూమికి భూమి లేదా పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ధర్ముల.రమేష్, మడివి. దుర్గారావు, కట్టం. ముత్యాలరావు, సర్పంచ్ రంగమ్మ, కుంజా. సత్తిబాబు, పూనెం. రామారావు, రాజులు, రమేష్, సమతా తదితరులు పాల్గున్నారు.

# గిరిజన సంక్షేమ సిఆర్టి ల సమస్యలు పరిష్కరించాలి టిపిటిఎఫ్



భద్రాచలం ప్రతినిధి (భారత్ రిపోర్టర్):గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సిఆర్టి) సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ కార్యాలయం ముందు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సిఆర్టి లు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపి వారిని ఉద్దేశించి బుటారి రాజు మునిగడప రామాచారి లు మాట్లాడుతూ.... అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం గడిచినప్పటికీ నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వ విధానాలను ప్రస్తుత పాలకులు కూడా కొనసాగిస్తున్నారని, గిరిజన సంక్షేమ సిఆర్టి లకు రెండు సంవత్సరములు గడిచిన పిఆర్సి బకాయిలు చెల్లించకపోవడం, సుమారు గత ఏడు నెలల నుండి నెలవారి జీతములు విడుదల చేయకపోవడం విచారకరమని, అతి తక్కువ నామమాత్రపు వేతనంతో పని చేస్తున్న వీరికి నెలనెలా జీతం చెల్లించకపోవడం ప్రభుత్వ సాచివేత ధోరణికి నిదర్శనమని అన్నారు. సరిపడా విద్యాసంస్థలు పనిభారం ఉన్నప్పటికీ వీరి సర్వీసును రెగ్యులరైజ్ చేయకపోవడం, సమస్యలు పరిష్కరించకపోవడం, వారు పనిచేస్తున్న పోస్టు యొక్క కనీస వేతనమును చెల్లించకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అన్ని రకాల ఆర్థిక లాభాలు సౌలభ్యాలు కల్పించకపోవడం ప్రభుత్వ శ్రమదోపిడికి నిదర్శనమని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృతరూపం దాల్చడానికి ముందే ప్రజా ప్రభుత్వం అని తమకు తామే అభివర్ణించుకుంటున్న పాలకులు సిఆర్టి లతో చర్చలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు

## సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్లో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

## స్కూల్ ప్రిన్సిపాల్ టీనా కొరియా కోస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..



పోలవరం (భారత్ రిపోర్టర్):పోలవరం మండల కేంద్రంలోని స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ లో స్కూల్ ప్రిన్సిపాల్ టీనా కొరియా కోస్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్( పాఠశాల పూర్వ విద్యార్థి) దేవర రాజశేఖర్ రావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫాదర్ ప్రకాష్ పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవర రాజశేఖర్ రావుమాట్లాడుతూ ఈ పాఠశాలలో నేను చదువుకోవడం ఒక వరం అని అన్నారు. ఆయన ప్రతి క్లాస్ టీచర్లను గుర్తుపెట్టుకుని వారి పేర్లు కూడా ప్రస్తావించారు. మధ్యతరగతి కుటుంబంలో పుట్టి నేడు ఈ స్థాయికి ఎదగడానికి ముఖ్య కారకులు సిస్టర్ ఎల్సిసి, సిస్టర్ అనన్సీయా అని అన్నారు. కృతజ్ఞతగా పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులకు, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పారితోషికం అందించారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు.



వివిధ రకాల ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించిన విద్యార్థులను అభినందించి, విద్యార్థులకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థిని విద్యార్థులు పలు రకాల వేషధారణలతో, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆటపాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ టీనా కొరియా కోస్, అప్పారావు మాస్టర్, స్కూల్ టీచర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో గ్రామ రెవెన్యూ సదస్సు



పోలవరం(భారత్ రిపోర్టర్):పోలవరం మండలం పోలవరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం పోలవరం గ్రామ రెవెన్యూ సదస్సు తహశీల్దారు సాయిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు తమ భూసంబంధిత సమస్యలపై ఫిర్యాదులు, వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుంకర వెంకటరెడ్డి,ఎంపిడిఒ శ్రీనివాసరావు, సర్పంచ్ పాడుం పుష్ప, జనసేన పోలవరం మండల అధ్యక్షులు గుణపర్తి చిన్ని, జనసేన నాయకులు కొణతాల ప్రసాద్, జనసేన మండల ఉపాధ్యక్షులు తెలగం శెట్టి రాంప్రసాద్, నీటి సంఘం ప్రెసిడెంట్ పాదం ప్రసాద్, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు



చిన్నంబావి మండలం (భారత్ రిపోర్టర్):మండల పరిధిలోని వెలగొండ గ్రామంలో భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవం ఆదివారం కావడంతో శనివారమే ఈ వేడుకలను నిర్వహించడం గమనార్హం. ఈ సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన వివిధ గణిత బోధనోపకరణాలతో మేళా నిర్వహించారు. అదేవిధంగా గణితంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి ప్రపంచంలో గణితం యొక్క ప్రాముఖ్యత మరియు ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశానికి గణితంలో సుదీర్ఘమైన ప్రస్థానం ఉందని, మనం దీన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. రామానుజన్ గణితంలో చేసిన కృషి గురించి నేటి తరానికి అవగాహన కల్పించడమే కాకుండా మనదేశంలో గణితశాస్త్ర అధ్యయనానికి అదనపు ప్రోత్సాహకాలను అందించాలని సూచించారు. 12 సంవత్సరాల వయసులోనే గణితంలో రామానుజన్ మంచి గుర్తింపు పొందారని, ఆయన గణిత పరిశోధనలు చూసి ఇతర గణిత శాస్త్రవేత్తలు ఆశ్చర్యపోయే వారనీ తెలిపారు. ఆయన తన 32వ ఏట మరణించినా, బతికింది తక్కువ కాలమే అయినా గణిత శాస్త్రంలో ఇన్ఫినిటీ సిరీస్, నంబర్ థియరీ, కంటిన్యూడ్ ఫ్రాక్షన్స్, గేమ్ థియరీ వంటి ఎన్నో కొత్త ఫార్ములాలను అందించారన్నారు. అనంతరం పాఠశాల గణిత ఉపాధ్యాయిని శ్రీదేవిని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం శాలువాతో సన్మానించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశంతో పాటు ధ్యాన దినోత్సవం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడుతో పాటు ఉపాద్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..




మడకశిర (భారత్ రిపోర్టర్):మడకశిర నియోజకవర్గం వ్యాప్తంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్ని ఆయా పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా జరుపుకున్నారు మడకశిర నియోజకవర్గంలోని గుడిబండ ఆగండి అమలాపురం రోళ్ళ మడకశిర మండలంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మండల కేంద్రాల్లో బాణ సంచాల పేల్చి వైఎస్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు కొన్నిచోట్ల వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా బ్లడ్లు పదవ తరగతి విద్యార్థులకు బట్టలు, పెన్నులు స్కేలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఈర లక్కప్ప, అదేవిధంగా మాజీ మంత్రి నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి,రవి శేఖర్ రెడ్డి జి బి శివకుమార్, జెడ్పిటిసిలు,ఎంపీపీలు, ఎంపీటీసీలు సర్పంచులు పాల్గొన్నారు,అమరాపురం మండలంలో ఎంపీపీ ఈరన్న జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,అమరా పురంసర్పంచ్ వాగేష్, ఎంపిటిసిలు నాగభూషణ,నారాయణ గౌడ్, హనుమంతరాయప్ప, సర్పంచులు చిత్తయ్య, ఈరన్న, సదానంద గౌడ్ ఒక్కలిగల కార్పొరేషన్ డైరెక్టర్లు వీరకేతప్ప,గగన, భాగ్యమ్మ ,నాయకులు గుడిబండ మండలంలో జడ్పిటిసి భూతరాజు,ఎంపీపీ రాధమ్మ, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ ఎంపీటీసీ పుష్పలత నాగేంద్ర, సర్పంచులు యంజేరేగౌడ్ తిప్పేస్వామి,అశ్వత్త ,కవితా ఓబన్న,లక్ష్మమ్మ, రోళ్ళమండలంలో జడ్పీటీసీ అనంతరాజు ఎంపీపీ విజయేంద్ర.అగలి, మడకశిర మండలాల్లో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మహాసభలు విజయవంతం

## కోరుతూ మండల విద్యాధికారి చే పోస్టర్ ఆవిష్కరణ



భద్రాచలం ప్రతినిధి (భారత్ రిపోర్టర్):స్థానిక బాలికల ఉన్నత పాఠశాల భద్రాచలం నందు నల్గొండ జిల్లాలో 28 ,29 ,30 తేదీలలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ మండల విద్యాధికారి తోట మల్ల రమ పోస్టర్ల ను ఆవిష్కరించడం జరిగింది. కార్యక్రమం జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం. శ్రీనివాస్, కార్యదర్శి పుష్పలత, సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, సంఘ సభ్యులు సత్యవాణి , నాగ సువర్చల , తదితరులు పాల్గొన్నారు

## పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాని

## ఆకస్మికంగా తనిఖీ చేసిన.. డి ఎం హెచ్ ఓ గోపాల్ రావు




వాజేడు ప్రతినిధి (భారత్ రిపోర్టర్ ) మండల పరిధిలో పేరూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి గోపాల్ రావు ఆకస్మికంగా రోగుల గదులను,మందుల ల్యాబ్ ను,పరిశీలించి,హాస్పిటల్ కు రోజుకు ఎంత మంది రోగులకు ట్రీట్మెంట్ జరుగుతుంది అని రోగుల రిజిస్టర్ తనిఖీ చేసిన అనంతరం హాస్పిటల్ ఉద్యోగుల స్టాఫ్ హాజరు రిజిస్టర్ పరిశీలించి వారి పనితీరు వివరాలు సేకరించారు, ఈ తనిఖీలో హాస్పిటల్ డాక్టర్ తరుణ్ , ఫార్మసిస్ట్ సతీష్, హెల్త్ అసిస్టెంట్ శ్రీను లు ఉన్నారు

## వైయస్ జగన్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు అన్నదానం..




పోలవరం(భారత్ రిపోర్టర్):మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ నాయకులు కరిబండి శీను, దేవిశెట్టి రమేష్ సహకారంతో పోలవరం మండలం స్థానిక గోదావరి నిర్ణయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి స్వయంగా వృద్ధులకు భోజనాలు వడ్డించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ బర్త్ డే కేక్ ను కట్ చేసి వైఎస్ జగన్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూటాల వైస్ ప్రెసిడెంట్ కరిబండి శీను, వైయస్సార్ మండల యూత్ అధ్యక్షులు దేవిశెట్టి రమేష్, దిగుమర్తి తేజ, భూలోకం, నారాయణరావు, సతీష్, రాంబాబు, ద్రావిడ్, బాబి, వెంకన్న, వీరరాఘవులు, పోసి తదితరులు పాల్గొని వృద్ధులకు భోజనాలు వడ్డించారు.

## పురుషోత్తపట్నం ఘనంగా వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు



భద్రాచలం ప్రతినిధి (భారత్ రిపోర్టర్): ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా, ఎటపాక మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారు, అన్ని పంచాయతీల నుంచి, పురుషోత్తపట్నం లో వైఎస్ఆర్ విగ్రహం వద్ద, ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య, కేరింతలతో ఎంతో ఉత్సాహంగా, భారీ కేకును కట్ చేయడం జరిగింది. అనంతరం అందరూ కలిసి భద్రాచలం నందు గల నన్నపనేని మోహన్ జడ్పీ హైస్కూల్లో పేద పిల్లలకి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సులు, పంచడం జరిగింది. కార్యక్రమంలో ఎటపాక ఎంపీపీ కాకా కామేశ్వరి, స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, స్థానిక ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి, రాయనపేట ఎంపీటీసీ, సోయం వెంకటరమణ, నెల్లిపాక ఎంపీటీసీ, బూరం అంజలి, పార్టీ జిల్లా కార్యదర్శి, దామెర్ల రేవతి, ఉప సర్పంచ్, తోట శశి కుమార్, మాజీ సొసైటీ చైర్మన్, ఆకుల వెంకటరమణ, మర్మం శంకర్, అన్నెం జయచంద్రారెడ్డి, భోగాల వీరారెడ్డి, కుందూరు రామిరెడ్డి, సా రెడ్డి పెద్ద శ్రీనివాస్ రెడ్డి, బా రెడ్డి లక్ష్మారెడ్డి, ప్రగల్ల రమేష్, కమ్మిల రామ్మోహన్రావు, మద్దెల రాముడు, నూతలపాటి బాలస్వామి, ఆకుల కామేష్, దామెర్ల దుర్గయ్య, రాజారావు, ముత్తి బోయిన రాము, కాకాని సురేష్, ముక్కా శీను, యేసుపాక వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, కోడూరి నవీన్ కుమార్ కొప్పుల వెంకటేశ్వరరావు కన్నాయిగూడెం మణి, దుద్దుకూరు వెంకటేశ్వరరావు, నూతనపాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి పండు, బాసిరెడ్డి సుబ్బమ్మ, అన్నెం నాగమణి, అన్నెం మంగమ్మ, అన్నెం లక్ష్మి, కర్ణ లక్ష్మి, సోము సీతమ్మ, గొంగడి సీతమ్మ. కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# పోలవరంలో ఘనంగా వైయస్ జగన్ జన్మదిన వేడుకలు



పోలవరం, (భారత్ రిపోర్టర్): పోలవరం మండలం పోలవరం లో మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధ్యక్షులు జగన్మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు వైసీపీ పోలవరం మండల కన్వీనర్ బుగ్గ మురళి కృష్ణ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలవరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జోహార్ రాజశేఖర్రెడ్డి, జగన్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం వైయస్ జగన్ బర్త్డే కేక్ ను మండల వైసీపీ కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ కట్ చేసి పంచిపెట్టారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సర్పంచ్ పాడుం పుష్ప, ఉప సర్పంచ్ కోరశిక శ్రీనివాస్, పాడుం శ్యాం కుమార్, ఈర్నాల జాన్ బాబు, అక్కాబత్తుల రాజు, చాన్, వర్మ,సురేష్, ధర్మరాజు తదితరులు పాల్గొన్నారు.

# కౌతాళం తహసీల్దార్ కార్యాలయం నందు ఏఐఎస్ఎఫ్ దర్న




మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):పెండింగ్ లో ఉన్న 3580కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే విడుదల చేయాలని అలాగే పేద విద్యార్థులకు ఉన్నత పీజీ విద్యను దూరం చేసే జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగాకర్నూలు జిల్లా కౌతాళం మండల తహసీల్దార్ కార్యాలయంలో ధర్నా చేసి విద్యార్థులు అందరూ కలిసి ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగింది వెంటనే ప్రభుత్వం స్పందించాలని కోరారు

# ప్రజలకు 24 గంటలపాటు, మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపి వేయడం జరుగుతుం ది.

## -మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ మహబూబ్నగర్ కార్య నిర్వా హక అభియాంత పుట్టా వెంక టరెడ్డి.

నారాయణపేట జిల్లా ప్రతినిధి, (భారత్ రిపోర్టర్): తేదీ 22- సా యంత్రం 6:00 గంటల నుండీ 23 -సాయంత్రం 6:00 గంటల వరకు అనగా 24గంటలు నీటి సరఫరా నిలిపి వేయడం జరు గుతుంది. ఎందుకు కోసం అన గా మరికల్ నుండి నారాయణ పేట పోయే దారి లో కొత్త తం డా దగ్గర మిషన్ భగీరథ పైపు లైన్ లీకేజీ అవుతున్నదున, లీ కేజీ అవుతున్న పైపులు తీసి, కొత్త పైపులు అమర్చటాని కి, నీటి సరపరా నిలిపివేయడం జరుగుతుంది. ఇట్టి పని పూర్తి కావడానికి సుమారు 24 గం టలు నీటి సరపరా ఆపివేయ డం జరుగుతుంది. దీనివలన మన్యంకొండ నీటి శుద్ధి కేంద్రం నుండి, నీటి సరపరా అయ్యే దేవరకద్ర, నారాయణపేట,మ క్తల్ ఆసెంబ్లీ నియోజక వర్గాల లోని (దేవర్ కదర, నర్వ, మరి కల్,ఊట్కూర్,నారాయణ పే ట, దామరగిద్ద మండలాలు పూర్తి గా, కౌకుంట్ల,చిన్నచింత కుంట,మక్తల్, దన్వాడ మండ లాలు పాక్షికంగా,మక్తల్ నారా యణపేట మున్సి పాలిటీలు పూర్తిగా, మొత్తం 245 గ్రామా లు, 2 మున్సిపాలిటీలు నీటి సరపరా ఉండదు, కావున ప్ర జలందరూ సహకరించగలరని మహబూబ్నగర్ మిషన్ భ గీరథ గ్రిడ్ డివిజన్ కార్యనిర్వా హ అభయంత పుట్టా వెంకట రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# వైసీపీ అధినేత జగన్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించిన..వైసీపీ నాయకులు కురుబ దామోదర్ గౌడ్



అనంతపురం పట్టణ రిపోర్టర్ రాజేంద్ర/ (భారత్ రిపోర్టర్):మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా అనంతపురంలోని రుద్రంపేట బైపాస్ నందు జై జగన్ అనే నినాదం తో కేక్ కటింగ్ చేసిన కురుబ దామోదర్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..లక్షలాది మంది ప్రజలకు జగన్ ఓ గుండె ధైర్యం.. విలువలకు కట్టుబడిన నేత జగన్.. పదేళ్లలో ఓ విజనరీగా తాను అనుకున్నది ప్రజలకు చేసి చూపించాడు.. మాటకు కట్టుబడే నేతగా ఉన్నాడు కాబట్టే ప్రజలు ఆయనకు పట్టం కట్టారు.. సీఎంగా పని చేసిన సమయంలో 95 శాతం ఎన్నికల హామీలు నెరవేర్చాని ప్రశంసలు కురిపించారు వైఎస్ఆర్సిపి నాయకులు కురుబ దామోదర్ గౌడ్ . అధికారం ఉన్నా లేకున్నా ప్రజల కోసం నిలబడే వ్యక్తి జగన్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు వైఎస్ఆర్సిపి యూత్ సాకే కరుణాకర్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కక్కలపల్లి రూరల్ రెవెన్యూ సదస్సులో రసా..భస

### ఉదయం ఉనికి కోసం అగచాట్లు... మధ్యాహ్నం రెవెన్యూ సదస్సు మైమరపు

**పారదర్శకంగా రెవెన్యూ సదస్సును నిర్వహించిన తహసిల్దార్ మోహన్ కుమార్**




అనంతపురం రూరల్ రిపోర్టర్ రాజేంద్ర (భారత్ రిపోర్టర్):స్థానిక రూరల్ మండల పరిధిలోని కక్కలపల్లి రూరల్ పంచాయతీలో సచివాలయం వేదికగా, సర్పంచ్ అధ్యక్షతన ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కానీ రెవెన్యూ సదస్సులో ప్రోటోకాల్ పేరుతో ఐదేళ్లలో బాధ్యతగా వ్యవహరించని నాయకులు, పలువురు నాయకులు ఉదయం ఉనికి కోసం రెవెన్యూ సదస్సును కాస్త రసా..భస గా మార్చారు. రెవెన్యూ సదస్సులో ఇంత బాధ్యతగా గొంతెత్తి అరుస్తున్నారంటే వీరికి పంచాయతీ ప్రజల పై ఎంత మమకారము అన్న సందేహం వద్దు సుమీ. ఉదయం ఇంతలా వ్యవహరించిన నాయకులు మధ్యాహ్నం అయ్యే సరికి బాధ్యత మరిచి, రెవెన్యూ సదస్సులను ప్రజల మమకారాన్ని మైమరచారు. ఈ నిర్వాకాన్ని చూసిన ప్రజలు నాయకుల తీరుపై ముక్కున వేలేసుకున్నారు. రెవెన్యూ సదస్సులో రసా.. భస గా కొనసాగుతుండగా తహసిల్దార్ మోహన్ కుమార్ సమయమనం పాటించి ఇరు వర్గాల నాయకులను సర్దుచెప్పి రెవెన్యూ సదస్సులను రాజకీయ పార్టీలకతీతంగా ప్రభుత్వ ఆదేశాలనుసారం ప్రజల ఉపయోగాలను దృష్టిలో పెట్టుకొని వ్యవహరిస్తామని తెలియజేస్తూ రెవెన్యూ సదస్సును దిగ్విజయంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అర్జీలు ఇచ్చుకున్నారు.

## గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పై డీఎంహెచ్వో ప్రత్యేక సమావేశం




అనంతపురం పట్టణ రిపోర్టర్ రాజేంద్ర (భారత్ రిపోర్టర్):డీఎంహెచ్వో కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ఆధ్వర్యంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం, డిస్టిక్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కమిటీ పలు తీర్మానాలు చేయగా, ముఖ్యంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం , జిల్లాలో పగడ్బందీగా అమలుపరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియపరచాలని రైల్వే స్టేషన్లో ,బస్టాండ్ లో మొదలగు జన సంచార ప్రదేశాలలో ఫ్లెక్సీలు, హోర్డింగ్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. సచివాలయం ,అంగన్వాడి కేంద్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తీర్మానించారు. ఇంటర్ స్టేట్ కర్ణాటక సరిహద్దు జిల్లాల అధికారులతో, కోఆర్డినేషన్ మీటింగ్ జరపాలని తద్ ద్వారా అన్ని ప్రాంతాలలో లింగ నిర్ధారణ జరగ కుండ తగు చర్యలు చెప్పట్టాలని సూచించారు, అలాగే ప్రతి ప్రభుత్వ,మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టం పై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జూనియర్ కళాశాలలో పాఠశాలలో కూడా వైద్య సిబ్బంది ఈ చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు, స్కానింగ్ సెంటర్స్ ఏర్పాటు చేసినటువంటి ఆసుపత్రి యాజమాన్యం. డాక్టర్స్ ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని చట్టం అతిక్రమించినచో చర్యలు తీసుకోవడం జరుగుతుందని , అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించిన, లేదా ప్రోత్సహించిన అట్టి వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశం లో ప్రోగ్రాం అధికారులు డా సుజాత, డా యుగంధర్, డా అనుపమ, డా రవిశంకర్, సర్వజన ఆస్పత్రి చిన్నపిల్లల నిపుణులు డా రవికుమార్, స్త్రీ విభాగం నిపుణులు డా నిస్సార్ బేగం, డా ప్రసన్న భారతి, పేతాలజిస్ట్, డా లక్ష్మి ,డిపిఆర్ఓ గురుమూర్తి, డెమో, త్యాగరాజ్, డిప్యూటీ హెచ్ ఈ ఓ గంగాధర్, ఐసిడిఎస్, సి డి పి ఓ వెంకట కుమారి, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు , ఆర్డిటి డాక్టర్ దుర్గేష్, రెడ్స్ అనిత, హెడ్స్ రామ్మోహన్, ఆరోగ్య బోధకులు వేణు, వెంకటేష్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ , ఆషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## నార్పలలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



నార్పల(భారత్ రిపోర్టర్) :నార్పల మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించి, వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ తిరుగులేని నాయకుడు పోరాటానికి నిలువెత్తు నిదర్శనం జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట పెన్నిధి అలుపెరుగని నాయకుడు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ సుప్రియ, ఉపసర్పంచ్ శ్రీరాములు, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర ఎడమ కాలువ నీటి సంఘం చైర్మన్ గా టిప్పు సుల్తాన్...ఉప చైర్మన్ గా ఉషేన్ ఫీరా..

**జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి,మంత్రాలయం తెదేపా ఇన్చార్జి వర్యులు రాఘవేంద్ర రెడ్డి,సీనియర్ నాయకులు శ్రీ చూడి ఉలిగయ్య కూడ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు సహకారంతో ఎన్నిక...**




మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల(భారత్ రిపోర్టర్): ఈరోజు కర్నూల్ నందు జలమండలి కార్యలయం నందు జరిగిన సాగునీటి ప్రాజెక్టుల కమిటీ ఎన్నికల భాగంగా తుంగభద్ర ఎడమ కాలువ ఛైర్మన్ గా టిప్పు సుల్తాన్ ,ఉప ఛైర్మన్ గా ఉషేన్ ఫీరా డిస్ట్రిబ్యూటర్ చైర్మన్లు ఎన్నుకోవడం జరిగినది.అదేవిధంగా కూటమి పార్టీ నాయకులు చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ యువ నాయకులు విద్య శాఖ మంత్రి నారాలోకేష్ ఆదేశాల మేరకు ఈరోజు చైర్మన్లను ఎన్నుకోవడం జరిగినది. ప్రత్యేకంగా ఏపీ సీఎం చంద్రబాబు కు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలియజేశారు. పశ్చిమ తీరం ప్రాంతం వెనకబడిన ప్రాంతం కావడంతో అన్నదాతల మేలుచేకూర్చేలా మమ్మల్ని నమ్మి ఇంత పెద్ద హోదా కల్పించినందుకు చంద్రబాబు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషం వ్యక్తం చేశారు టిప్పు సుల్తాన్ ఆంధ్రప్రదేశ్ నీటి వాటా శాతం ఎంతవరకు ఉందో వాటిని రప్పించుకొని మన అన్నదాతలకు అండగా ఉంటామని,ఇంకా మెరుగైన అవకాశాల కోసం పోరాడుతామని రైతుల పక్షాన నిలబడుతామని తెలుపుకుంటూ,రాష్ట్ర ప్రభుత్వానికి ,మంత్రాలయ నియోజక వర్గ ప్రజలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి డిస్ట్రిబ్యూటర్ చైర్మన్లు, డబ్ల్యూ యు ఏ చైర్మన్లు తెదేపా సీనియర్ నాయకులు చందఖాన్, సాయిబాబా,రామాకాంత్ రెడ్డి,ముత్తు రెడ్డి,అడివప్ప గౌడ్,తొవి రామకృష్ణ, హల్వి సిద్ధప్ప,రామాలింగన్న,కురువ వీరేశ్, తెలుగు యువత వెంకటపతి రాజు సతీష్ నాయుడు సురేష్ నాయుడు, డా"రాజనంద,మాలపల్లి లక్ష్మయ్య, లక్ష్మన్న,బసవరాజు,చిన్న సిద్దయ్య,, ఉశేన్ భాషా , నాగరాజు, పెద్దకడుబూరు నరసన్న మొదలగు కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు,వివిధ మండల డిస్ట్రబ్యూటర్ల చైర్మన్లు పాల్గొనడం జరిగినది

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):హిందూ, ముస్లిం , ,క్రైస్తవ సోదరులంతా ఒకటనే సోదరభావంతో జర్నలిస్టులువనపర్తి పట్టణ కేంద్రంలోని రాజీవ్ చౌక్ లో శనివారం వనపర్తి జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి క్రైస్తవ జర్నలిస్టు సోదరులకు మరియు వనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీనియర్




జర్నలిస్ట్ డి రవిప్రసాద్ కేక్ కట్ చేసి హిందూ, ముస్లిం సోదరులకు కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కుల మత వర్గ బేధాలు లేకుండా భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే సంప్రదాయం మన దేశ ప్రజలదనీ ఈ సందర్భంగా ఆయన అన్నారు. అదేవిధంగా క్యూ న్యూస్ రిపోర్టర్ కే.ఆంజనేయులు మాట్లాడుతూ ఇలాంటి ఐక్యతను చాటే పండుగలను ప్రతి ఒక్కరూ కుల మతాలకతీతంగా ప్రోత్సహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు డి.రవి ప్రసాద్, కే ఆంజనేయులు, ఆర్ బాలరాజు, కే హుస్సేన్ , డి మన్యం, కాగితాల గోపాల్, నాగేశ్వర్, వెంకటేష్, శ్రీనివాసులు మరియు నాయకులు నందిమల్ల రాములు,గంధం పరంజ్యోతి, గంధం రాజు, టీచర్ త్యాగయ్య, గంధం ప్రసాద్, గంధం రవి మరియు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొని క్రైస్తవ సోదరులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## బలిజపల్లి, జంగమాయపల్లి జంట గ్రామాలను వేరు,వేరు గ్రామ పంచాయితీలుగా కొనసాగించాలి



వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):అభివృద్ధి నినాదంతో సాధించుకున్న హక్కును రాజకీయ లబ్ధికోసం,స్వార్థ రాజకీయాల కోసం కొందరి కుట్ర.ఉమ్మడి గ్రామపంచాయితిగా చేస్తే మరో లగచర్ల ఉద్యమం చేస్తాం.30ఏండ్లుగా పోరాటం చేసి గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత మా కలను గౌరవ నిరంజన్ రెడ్డి గారు నెరవేర్చి బలిజేపల్లి, జంగమాయపల్లి గ్రామాలను ప్రత్యేక గ్రామపంచాయతిలుగా చేశారని,వేరు వేరు గ్రామపంచాయతీలుగా ఏర్పాటు అయిన తర్వాత గ్రామాలు శరవేగంతో అభివృద్ధి చెందాయని రెండు గ్రామాల ప్రజలం ఐకమత్యంతో మెలుగుతున్నామని ఆటువంటి మా మధ్య మనస్పర్థలు,విబేధాలు సృష్టించి మళ్ళీ రెండు గ్రామాలను కలిపి ఉమ్మడి గ్రామ పంచాయితీగా చేసి లబ్ధిపొందాలని స్థానిక ఎం.ఎల్. ఎ మేఘారెడ్డి,మాజీ జెడ్పిటీసి రమేష్ గౌడ్ కుట్ర పన్నుతున్నారని విట్ట.నరసింహ రెడ్డి రైతు బంధు అధ్యక్షులు గట్టు.నగేష్ మాజీ ఉప సర్పంచ్ విట్టా.సంజీవ్ రెడ్డి గ్రామ అధ్యక్షులు కుమ్మరి.బాలస్వామి ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం తీసుకోకుండా ఏకపక్షంగా అధికారం ఉంది కదా అని తమ రాజకీయ లబ్ధికోసం గ్రామాల మధ్య చిచ్చుపెట్టడాన్ని సహించబోమని హెచ్చరించారు.వరికివారు పంచాయితీ భవనాలు నిర్మించుకొని, రెవెన్యూ రికార్డు ఏర్పాటు చేసుకొని అభివృద్ధి దశలో కొనసాగుతున్న తమపట్ల రాజకీయ కుట్రలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ప్రజల అభిప్రాయం తీసుకోకుండా మళ్ళీ ఉమ్మడి గ్రామ పంచాయితీ చేయడానికి నిర్ణయం తీసుకుంటే తీవ్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు అనంతరం కలెక్టర్ ను కలసి వినతిపత్రం సమర్పించారు మా అభిప్రాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని కోరామని తెలిపారు.ఈ సమావేశంలో రాములు,బోయ.మంగయ్య,బోయ.రాములు,పి.కృష్ణారెడ్డి,జె.జగదీశ్వర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,నరేందర్ రెడ్డి,నరేష్, హరిజన్.వెంకటేష్,బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూల్ కలెక్టర్ ఆఫీస్ లో ఈరోజు కలెక్టర్ రంజిత్ భాషా నూతనంగా ఎల్ ఎల్ సి ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా



మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండల (భారత్ రిపోర్టర్):మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసిన మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘవేంద్ర రెడ్డి మరియు ఎల్ ఎల్ సి జిల్లా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ టిప్పు సుల్తాన్ చందా ఖాన్ సాయిబాబా ,ముత్తు రెడ్డి కోసిగి మాజీ జెడ్పిటిసి తోవి రామకృష్ణ , మంత్రాలయం మాజీ జెడ్పిటిసి ఆర్.లక్ష్మయ్య కౌతాళం మండల నాయకులు అడివప్ప గౌడ్, వెంకటపతి రాజు కురువ వీరేష్,. మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు.పాల్గొన్నారు

## చెన్నంపల్లి గ్రామంలో వాల్మీకి దేవాలయ ఏర్పాటుకు భూమి పూజా కార్యక్రమం

**భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**

**భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న బుల్లెట్ లింగమయ్య**



అనంతపురం పట్టణ రిపోర్టర్ రాజేంద్ర(భారత్ రిపోర్టర్):సింగనమల నియోజకవర్గ పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో రామాయణ రచయిత వాల్మీకి మహర్షి దేవాలయం నిర్మాణానికి భూమి పూజ చేసిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ. కార్యక్రమానంతరం వారు మాట్లాడుతూ.. వాల్మీకి మహర్షి దేవాలయ ఏర్పాటు కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందంటూ, వారి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ... చంద్రబాబు




నాయుడు అధ్యక్షతన రాష్ట్రంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉన్నారంటూ, మన భావితరాలకు దేశం నలుమూలల ప్రముఖుల విగ్రహాలు, విశిష్టతను ప్రసిద్ధి చెంది, భారతరాలకు మేధావుల అంకిత భావం ఆదర్శంగా అలవర్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సేవాదళ్ పార్లమెంట్ అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య మాట్లాడుతూ.. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి పనులు యదేచ్చగా జరుగుతున్నాయంటూ, అందరి ప్రజా ప్రతినిధులను కలుపుకొని ముందుకు వెళుతూ తనదైన శైలిని యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి పట్టణ జిల్లా పరిసర ప్రాంత ప్రజలకు అర్ టి సి సేవలు




వనపర్తి జిల్లా ప్రతినిధి (భారత్ రిపోర్టర్):23డిసెంబర్ సోమవారం నుండి వనపర్తి నుండి గచ్చిబౌలి కి బస్సు ప్రతిరోజూ ఉదయం వనపర్తి బస్టాండ్ నుండి ఉదయం 4.40 గంటలకు కొత్తకోట బస్టాండ్ మీదుగా బయలుదేరి ఔటర్ రింగ్ రోడ్డు మీదుగా 8.00 గంటలకు చేరుకొనును.కావున గచ్చిబౌలి కి వెళ్లే ప్రయాణికులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనగలరనిడిపోమేనేజర్ కోరారు

## ఈ సీజన్‌లో ఇమ్యూనిటీ పవర్‌ను ఇలా పెంచుకోండి.. వీటిని రోజూ తినండి..!



చలికాలంలో సహజంగానే మనల్ని శ్వాసకోశ సమస్యలు ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు చాలా చల్లగా ఉంటుంది. దీనికి తోడు వాతావరణం కూడా ఎల్లప్పుడూ చల్లగా ఉంటుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. చలికాలంలో సహజంగానే మనల్ని శ్వాసకోశ సమస్యలు ఇబ్బందులకు గురిచేస్తుంటాయి. గది ఉష్ణోగ్రత వద్ద ఉండే నీరు చాలా చల్లగా ఉంటుంది. దీనికి తోడు వాతావరణం కూడా ఎల్లప్పుడూ చల్లగా ఉంటుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు వస్తుంటాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. కనుక ఈ సీజన్‌లో మనం ఇలాంటి రోగాల నుంచి సురక్షితంగా ఉండాలంటే ఇమ్యూనిటీ పవర్ ను పెంచుకోవాల్సి ఉంటుంది. అందుకు గాను డైట్‌లో పలు మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యంగా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల మన శరీర రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దీంతో సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. అలాగే పలు ఇతర ఆరోగ్య ప్రయోజనాలు కూడా కలుగుతాయి. ఇక చలికాలంలో మన ఇమ్యూనిటీ పవర్‌ను పెంచే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

### బ్రోకలీ, బాదంపప్పు..

బ్రోకలీలో విటమిన్ సి, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. బ్రోకలీని పెనంపై కాస్త వేయించి తింటే ఎంతో రుచిగా ఉంటుంది. రోగ నిరోధక శక్తిని పెంచడంలో ఇది అద్భుతంగా పనిచేస్తుంది. రోగాలను రానివ్వదు. కనుక చలికాలంలో బ్రోకలీని తీసుకోవడం మరిచిపోకండి. అలాగే ఈ సీజన్‌లో బాదంపప్పును కూడా తినవచ్చు. ఈ పప్పులో విటమిన్ ఇ, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా ఉంచుతాయి. రోజూ గుప్పెడు బాదంపప్పును నీటిలో నానబెట్టి తింటుంటే ప్రయోజనం ఉంటుంది. వీటిని చలికాలంలో సాయంత్రం సమయంలో చక్కని స్నాక్స్‌లా కూడా తినవచ్చు.

### పాలకూర, చిలగడదుంపలు..

పాలకూరలో అనేక విటమిన్లు ఉంటాయి. ముఖ్యంగా విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. ఇవి శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. ఇన్‌ఫెక్షన్లు రాకుండా చూస్తాయి. పాలకూరను సూప్‌లలో వేసి తినవచ్చు. లేదా కాస్త వేయించి తినవచ్చు. దీంతో పాలకూరలో ఉండే పోషకాలను మనం పొందవచ్చు. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా సమృద్ధిగానే లభిస్తాయి. కనుక వీటిని తిని కూడా రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. ఈ దుంపల్లో బీటాకెరోటిన్ ఉంటుంది. ఇది మన శరీరంలో విటమిన్ ఎ గా మారుతుంది. దీంతో చర్మం ఆరోగ్యంగా ఉండడంతోపాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. అలాగే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. చిలగడ దుంపలను నేరుగా తినవచ్చు. జీర్ణం కావు అనుకుంటే కాస్త నెయ్యి వేసి ఉడికించి తినవచ్చు. ఎంతో రుచిగా ఉంటాయి.

### పసుపు, వెల్లుల్లి..

పసుపును మనం రోజూ వంటల్లో ఉపయోగిస్తుంటాం. అయితే దీన్ని పాలలో కలుపుకుని తాగితే మేలు జరుగుతుంది. పసుపులో కర్క్యుమిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది. అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. పాలలో పసుపు కలుపుకుని తాగితే రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చు. అలాగే శరీరంలోని వాపులు, నొప్పులు సైతం తగ్గుతాయి. కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అదేవిధంగా వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ అనే సమ్మేళనం రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. ఇది బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి రక్షణను అందిస్తుంది. కనుక వెల్లుల్లిని కూడా ఈ సీజన్‌లో అధికంగానే తీసుకోవాలి. దీంతో ఆరోగ్యంగా ఉండవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను తీసుకోవడం వల్ల చలికాలంలో ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్
RNI.APTEL/2023/88573
తెలుగు దినపత్రిక
BHARATH REPORTER


## ఇకపై రాష్ట్రంలో ఎలాంటి బెనిఫిట్ షో లు ఉండవు



తెలంగాణ : 'పుష్ప2: ది రూల్' ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో మృతి చెందిన రేవతి కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.25 లక్షలు అందించనున్నట్లు మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో ఇకపై సినిమా విడుదలకు ముందు రోజు ఎలాంటి బెనిఫిట్ షోలు ఉండవని స్పష్టం చేశారు. టికెట్ల రేట్ల పెంపునకూ అనుమతివ్వబోమని స్పష్టం చేశారు. తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడి కుటుంబానికి పరిహారం ఇస్తామన్న హామీని అల్లు అర్జున్ నిలబెట్టుకోలేదని వెల్లడించారు. శ్రీతేజ్ వైద్య చికిత్స కోసం అయ్యే ఖర్చును ప్రభుత్వమే చెల్లిస్తుందని వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు కాంగ్రెస్ పిలుపు




న్యూఢిల్లీ : కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ 24న దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. 'బాబా సాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్' పేరుతో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు శనివారం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి (ఆర్గనైజేషన్) కెసి వేణుగోపాల్ వెల్లడించారు. ఈ నెల 24వ తేదీ (మంగళవారం)న అన్ని జిల్లాల్లో ఈ నిరసనలు జరుగుతాయని, ఈ నిరసనల్లో అన్ని పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈమేరకు ఆయన అన్ని పార్టీ నేతలకు సర్క్యులర్ పంపినట్లు ఆయన తెలిపారు. మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, జిల్లా మెజిస్ట్రేట్‌లకు మెమోరాండం సమర్పించే వరకు ఈ మార్చ్ కొనసాగుతుందని వేణుగోపాల్ తెలిపారు. కాగా, మరోవైపు షా వ్యాఖ్యలపై అఖిలపక్ష పార్లమెంటు సభ్యులు, సెంట్రల్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సభ్యులు తమ నియోజకవర్గాల్లో డిసెంబర్ 22, 23 తేదీల్లో మీడియా సమావేశాల్ని నిర్వహించబోతున్నారని వేణుగోపాల్ పేర్కొన్నారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాజ్యాంగం 75 పూర్తైన సందర్భంగా జరిగిన చర్చలో మాట్లాడుతూ.. 'అంబేద్కర్ అనడం ఫ్యాషన్ అయింది. అంబేద్కర్ అంబేద్కర్.. అని పదేపదే జపం చేసే బదులు.. భగవంతుని పేరుని తలచుకుంటే స్వర్గంలో స్థానం సంపాదిస్తారు' అని కాంగ్రెస్ నేతల్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. దీంతో అమిత్ షా క్షమాపణలు చెప్పాలని, ఆయన పదవికి రాజీనామా చేయాలని ఇండియా బ్లాక్ నేతలు డిమాండ్ చేశారు. పార్లమెంటు సమావేశాలు నిన్నటితో (డిసెంబర్ 20) ముగిసినప్పటికీ.. అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్, ఇతర పార్టీలు నిరసనలు చేస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ సమ్మాన్ మార్చ్‌కి పిలుపునిచ్చింది.

## రైతు భరోసాపై అనుమానాలు అవసరం లేదు




తెలంగాణ : రైతు భరోసాపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నేడు ఏడో రోజు తెలంగాణ అసెంబ్లీ సమావేశాల వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా పై మాట్లాడారు. రైతు సమాజాన్ని ఆదుకునేందుకు తమ ప్రభుత్వం ముందుంటుందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. సాగులో లేని భూములకు వాళ్లు రైతు బంధు ఇచ్చారని ఆరోపించారు. రూ.22,600 కోట్లు దీని ద్వారా ఆయాచిత లబ్ధి చేశారని అన్నారు. రియల్ ఎస్టేట్, పారిశ్రామికవేత్తలకు కూడా రైతు బంధు ఇచ్చారని చెప్పారు. " మనం రాళ్లకు, గుట్టలకు ఇద్దామా ? " అని ప్రశ్నించారు. భూముల్లో రహదారి వెళ్తే దానికీ రైతుబంధు జమ చేశారని రేవంత్ రెడ్డి తెలిపారు.

## నివాస భవనంలో చెలరేగిన మంటలు.. నలుగురు మృతి



దేవాస్ : మధ్యప్రదేశ్‌లో దేవాస్‌లోని నయన్‌పూర్ ప్రాంతంలో ఓ నివాస భవనంలో అగ్నిప్రమాదం జరిగింది. ఈ ప్రమాదం వల్ల ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అగ్నికి ఆహుతి అయ్యారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు అని పోలీసు అధికారులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి నహర్ దర్వాజా పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జి మంజు యాదవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'శనివారం జరిగిన ఈ ఘటన నయాపురా ప్రాంతంలో జరిగింది. బహుళ అంతస్తుల భవనంలో దినేష్, ఆయన భార్య గాయత్రి, తన ఇద్దరు పిల్లలు ఇషికా, చిరాగ్‌లతో నివాసమంటున్నారు. దినేష్‌గా కార్పెంటర్ పనిచేస్తూనే ఓ పాల డైరీని నిర్వహిస్తున్నారు. బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్‌లో పాలడైరీని నడిపిస్తున్నారు. అదే భవనంలో పై అంతస్తులో వారు నివాసముంటున్నారు. షార్ట్ సర్క్యూట్ వల్ల భవనంలో మంటలు చెలరేగి వారంతా మంటల్లో చిక్కుకుని మృతి చెందినట్లు ప్రాథమికంగా అంచనా వేశాం. ఈ ఘటనపై పోలీసు బృందం దర్యాప్తు ప్రారంభించింది. మృతదేహాలను పోలీసులు వెలికితీశారు' అని ఆమె అన్నారు. ఈ ఘటనా స్థలానికి పోలీసు సూపరింటెండెంట్ (ఎస్పీ) పునీత్ గెహ్లాట్ చేరుకున్నారు.

## ప్రకాశం జిల్లాలో స్వల్ప భూకంపం




తాళ్లూరు (ప్రకాశం) : ఏపీలో మరోసారి స్వల్ప భూకంపం సంభవించింది. ప్రకాశం జిల్లాలోని ముండ్లమూరు మండలంలో శనివారం ఉదయం స్వల్ప భూప్రకంపనలు నమోదయాయి. శంకరాపురం, పోలవరం, పసుపుగల్లు, ముండ్లమూరు, వేంపాడు, మారెళ్ల, తూర్పుకంభంపాడులో భూమి కంపించింది. ముండ్లమూరు పాఠశాల నుంచి విద్యార్థులు బయటకు పరుగులు తీశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఉద్యోగులు బయటకు వచ్చారు. తాళ్లూరు మండలంలో స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. తాళ్లూరు, గంగవరం, రామభద్రాపురం, ఇతర గ్రామాల్లో రెండు సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలకు గురయ్యారు. ఇటీవల తెలుగు రాష్ట్రాలలో భూకంపం వచ్చిన సంగతి విదితమే.

# కుదుపు రేపే నిర్ణయం



భారత క్రికెట్ రంగంలో బుధవారం ఉరుము లేని పిడుగు పడింది. ఆస్ట్రేలియా పర్యటనలో భాగంగా భారత జట్టు అయిదు టెస్టులు ఆడుతుండగా సిరీస్ మధ్యలోనే అగ్రశ్రేణి భారత స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తన రిటైర్మెంట్ ప్రకటించడం అనేకమందిని ఆశ్చర్యపరిచింది. ఆస్ట్రేలియాలో బోర్డర్ - గవాస్కర్ ట్రోఫీలో భాగంగా బ్రిస్బేన్‌లోని మూడో టెస్ట్‌తో పాటు అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కెరీర్ సైతం ముగిసింది. సంచలనం రేపిన ఈ వార్త పలు అనుమానాలు, ఊహాగానాలకు కూడా తెర తీసింది. తాజాగా పెర్త్, బ్రిస్బేన్ మ్యాచ్‌లలో తుది జట్టులో స్థానం దక్కకపోవడంతో అశ్విన్ స్వచ్ఛందంగా ఆట నుంచి రిటైర్ అవుతున్నట్టు ప్రకటించారు. 'సిరీస్‌లో ఇప్పుడు నా అవసరం లేనట్టయితే, ఆటకు గుడ్‌బై చెప్పేస్తాను' అంటూ రిటైర్మెంట్‌కు ముందు భారత కెప్టెన్ రోహిత్ శర్మకు ఆయన తేల్చిచెప్పేశారు. 'ఆడే సత్తా నాలో ఇంకా మిగిలే ఉంది. బహుశా, (ఐపీఎల్ లాంటి) క్లబ్%-%స్థాయి క్రికెట్‌లో దాన్ని చూపుతాను. భారత జట్టు తరఫున ఆడడం మాత్రం ఇదే ఆఖరి రోజు' అన్న అశ్విన్ ప్రకటన క్రికెట్ అభిమానులు జీర్ణించుకోలేని విషయమే. మొత్తం 106 టెస్టుల్లో 537 వికెట్లు సాధించిన అశ్విన్ అత్యధిక వికెట్లు పడగొట్టిన రెండో భారత క్రికెటర్. 132 మ్యాచ్‌లలో 619 వికెట్లు సాధించిన నిన్నటి తరం అగ్రశ్రేణి స్పిన్నర్ అనిల్ కుంబ్లే తరువాత అలా ద్వితీయ స్థానంలో నిలిచారు అశ్విన్. బంతితోనే కాదు... బ్యాట్‌తోనూ అరడజను శతకాలు, 14 అర్ధ శతకాలతో 3,503 పరుగులు సాధించిన ఘనత ఆయనది. ఇంకా చెప్పాలంటే, గత 14 ఏళ్ళ పైచిలుకు కాలంలో స్వదేశంలో భారత జట్టు తిరుగులేని శక్తిగా ఎదగడం వెనుక ఈ తమిళ తంబి కీలక పాత్రధారి. ఈ ఏడాది బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఆయన ఏకంగా 11వ సారి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా ఎంపికై, ప్రపంచ రికార్డును సమం చేశారు. బరిలో ఓర్పు, బంతి విసరడంలో నేర్పు, ప్రత్యర్థిని బోల్తా కొట్టించడంలో నైపుణ్యం ఉన్న తెలివైన ఆటగాడాయన. అందుకే, ఆటలో ఈ అగ్రశ్రేణి ఆఫ్ స్పిన్నర్ చూపే ప్రతిభకు ప్రేక్షకులు జేజేలు పలికారు. ప్రస్తుత భారత జట్టు బౌలర్లలో ప్రత్యేకంగా నిలిచారు. ఏ క్రికెటరైనా విదేశాల్లో కాకుండా సొంతగడ్డపై ఆటకు స్వస్తి పలకాలనుకుంటారు. అది సర్వసాధారణం. ఎందుకంటే, స్వదేశంలో సొంత క్రీడాభిమానుల జయజయ ధ్వానాల మధ్య ఘనంగా వీడ్కోలు పలకవచ్చని భావిస్తారు. కానీ, అశ్విన్ అందుకు పూర్తి భిన్నంగా వ్యవహరించారు. దానికి కారణాలు లేకపోలేదు. ఆడే సత్తా ఉన్న ఏ క్రీడాకారుడైనా బరిలో ఉండాలనుకుంటాడే తప్ప, అవకాశం కోసం నిరీక్షిస్తూ బెంచ్ మీద కూర్చొనే జాబితాలో చేరాలనుకోడు. అది ఎవరికైనా బాధాకరమే. అలాంటిది... టెస్ట్ క్రికెట్ చరిత్రలో ఆరు టెస్ట్ సెంచరీలు, 500కు పైగా వికెట్లు తీసుకొన్న ఏకైక క్రికెటర్‌కు తరచూ అలాంటి అనుభవం ఎదురైతే? అది మరింత బాధ కలిగిస్తుంది. 38 ఏళ్ళ వయస్సులో, కెరీర్‌లో కాలం కరిగిపోతున్న వేళ... అశ్విన్‌కు అది అవమానమూ అనిపించింది. భారత క్రికెట్ జట్టు ఆస్ట్రేలియా సిరీస్‌లో మధ్యలో ఆయన హఠాత్తుగా తన రిటైర్మెంట్ ప్రకటించారనుకోవాలి. సరిగ్గా పదేళ్ళ క్రితం 2014 డిసెంబర్‌లో మరో అగ్రశ్రేణి భారత క్రికెటర్ ధోనీ సైతం ఇలాగే ఆటకు అల్విదా చెప్పారు. ఈ వాస్తవ పరిణామాలన్నీ గమనిస్తూ, క్షేత్రస్థాయి అంశాలను గమనంలోకి తీసుకున్న వారికి మాత్రం అశ్విన్ నిర్ణయం మరీ దిగ్భ్రాంతికరంగా తోచదు. అదే సమయంలో జీవితంలో, ఆటలో అత్యంత కఠినమైన ఈ నిర్ణయం తీసుకుంటున్నప్పుడు కూడా విమర్శల జోలికి పోకుండా, పక్కా జెంటిల్మన్‌గానే వ్యవహరిస్తూ అశ్విన్ తన నిర్ణయాన్ని ప్రకటించడం చెప్పుకోదగ్గ విషయం. ఆస్ట్రేలియా సిరీస్‌లోని తొలి మూడు టెస్టుల్లో అడిలైడ్‌లోని రెండో టెస్ట్‌లో మాత్రమే అశ్విన్‌కు జట్టులో స్థానం దక్కింది. ప్రతిభావంతుడైన పాతికేళ్ళ వాషింగ్టన్ సుందర్ అంతకంతకూ ముందు కొస్తూ, అశ్విన్‌ను పక్కకు జరిపి జట్టులో చోటు సంపాదించుకుంటూ పోతున్నారు. ఫలితంగా అశ్విన్ హుందాగానే పక్కకు తప్పుకున్నారు. వికెట్లు పడగొట్టడంలో పేరున్న ఈ స్పిన్నర్ నిర్ణయం 'వ్యక్తిగతం' అని రోహిత్ శర్మ చెప్పారు కానీ రిటైర్మెంట్ ప్రకటన అనంతరం విలేఖరుల ప్రశ్నలు వద్దని అశ్విన్ సున్నితంగానే తప్పుకోవడంతో కంటికి కనిపించని కథలున్నాయనే వాదనకు బలం చేకూరింది. అయితే, అశ్విన్ ఆది నుంచి జట్టు సమష్టి ప్రయోజనాలకై ఆడినవారే. అనేక సందర్భాల్లో సెలెక్టర్ల బంతాటలో వైట్ బాల్ గేమ్స్‌లో స్థానం దక్కించుకోకున్నా, పట్టుదలతో ఆడుతూ తనదైన స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పటికీ కనీసం మరో రెండేళ్ళ పాటు అంతర్జాతీయ స్థాయిలో ఆడగల సత్తా ఆయనకుంది. అయినా పక్కకు తప్పుకున్నారు. గతంలో ధోనీ ఆస్ట్రేలియాతోనే మెల్ బోర్న్ టెస్ట్‌లో హుందాగా టెస్ట్ క్రికెట్ నుంచి పక్కకు తప్పుకొని, యువకులకు దోవ ఇచ్చారు. కార ణాలేమైనా, అశ్విన్ ప్రస్తుతానికి పెదవి విప్పి పెద్దగా చెప్పకుండానే పదవీ విరమణ ప్రకటించారు. పేరు ప్రతిష్ఠలు, డబ్బు అన్నీ కెరీర్‌లో భాగమైన ఆటగాళ్ళు వాటన్నిటినీ వదులుకొని, రిటైరవుతున్నట్టు చెప్పడం నిజానికి ఎప్పుడూ కష్టమే. అశ్విన్ కూడా అందుకు మినహాయింపేమీ కాదు. కాకుంటే, పైకి గంభీరంగా కనిపిస్తూ భావోద్వేగాల్ని ప్రదర్శించకపోవడం విశేషం. అశ్విన్ వ్యక్తిగతం మాటెలా ఉన్నా, ఆయన నిష్క్రమణతో భారత క్రికెట్ ఇప్పుడో చిత్రమైన సంధి దశలో నిలిచింది. బహుశా, ఈ ప్రతిభావంతుడి తాజా నిర్ణయంతో ఒకప్పటి ఫామ్ కోల్పోయి, తడబడుతున్న రోహిత్ శర్మ, కోహ్లీలు సైతం ఆత్మపరిశీలనలో పడాల్సి రావచ్చు. ఎంతైనా ఆర్ట్ ఆఫ్ 'లీవింగ్' కూడా ఆర్ట్ ఆఫ్ 'లివింగ్'లో భాగమే కదా! వెరసి, అశ్విన్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం అన్వేషణతో పాటు ఆయన నిష్క్రమణకు దారి తీసిన పరిస్థితులపై చర్చ చాలాకాలం కొనసాగడం ఖాయం.

# ఇదేనా అంబేడ్కర్ వారసత్వం!



అనుకున్నట్టే పార్లమెంటు శీతాకాల సమావేశాలు పరస్పర వాగ్యుద్ధాలతో మొదలై ఘర్షణలతో ముగిశాయి. పార్లమెంటు ముఖద్వారం వద్ద అధికార, విపక్ష సభ్యులు ఒకరినొకరు తోసుకోవటం, ఒకరిద్దరు గాయపడటం, పోలీసు కేసుల వరకూ పోవటం వంటి పరిణామాలు అందరికీ దిగ్భ్రాంతి కలిగించాయి. తమ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముకేశ్ రాజ్‌పుత్‌లు గాయపడ్డారని బీజేపీ అంటున్నది. కాదు... వారే తమను పార్లమెంటులోకి వెళ్లకుండా అడ్డగించారని, ఆ తోపులాటలో కిందపడ్డారని కాంగ్రెస్ చెబుతున్నది. వారు అడ్డగించటం వల్ల తమ నాయకుడు మల్లికార్జున్ ఖర్గే కూడా గాయపడ్డారని, ముగ్గురు బీజేపీ ఎంపీలు రాహుల్ గాంధీపై భౌతికదాడికి పాల్పడ్డారని వివరి స్తున్నది. రెండు వర్గాలూ అటు స్పీకర్‌కూ, ఇటు పోలీసులకూ ఫిర్యాదులు చేసుకున్నాయి. నాగాలాండ్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ సభ్యురాలు కోన్యాక్ తనతో రాహుల్ గాంధీ అభ్యంతరకరంగా ప్రవర్తించారని ఆరోపించారు. ఈ విషయంలో రాహుల్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదయ్యే అవకాశం ఉన్నదంటున్నారు. అసెంబ్లీ సమావేశాలప్పుడు ఏదో వివాదం రేకెత్తి ఒకరిపైకొకరులంఘించటం, ఘర్షణపడటం, కుర్చీలు విసురుకోవటం,దుర్భాషలాడుకోవటం రాష్ట్రాల్లో సర్వసాధారణమైంది. కానీ ఇదేమిటి... దేశమంతటికీ ప్రాతినిధ్యం వహించే అత్యున్నత చట్టసభ ఇంత చట్టుబండలు కావటం ముందూ మునుపూ విన్నామా? సమావేశాల ప్రారంభంలోనే అదానీ వ్యవహారంపై విపక్షాలు పెద్ద రగడ సృష్టించాయి. ఆయనపై అమెరికాలో క్రిమినల్ కేసులు నమోదయ్యాయని, అరెస్టు చేస్తారని వచ్చిన వార్తలు నిజం కావని ప్రముఖ న్యాయవాదులు చెప్పాక అది సద్దుమణిగింది. వివాదాలు ఉండొచ్చు... విధానాల విషయంలో విభేదాలుండొచ్చు. కానీ చట్టసభ అనేది అధి కార, విపక్షాలు ప్రజలకు గరిష్టంగా మేలు చేయటానికి గల అవకాశాలను అన్వేషించే వేదిక. తమ నిర్ణయాల పర్యవసానం గుర్తెరగకుండా పాలకపక్షం ప్రవర్తిస్తున్నప్పుడు విపక్షాలు నిరసన గళం వినిపిస్తాయి. అందువల్ల పాలకపక్షం తనను తాను సరిదిద్దుకునే ఆస్కారం కూడా ఉంటుంది. అది లేనప్పుడు కాస్త ఆలస్యం కావొచ్చుగానీ... అధికార పక్షానికి ప్రజలే కళ్లు తెరిపిస్తారు. ఇందిరాగాంధీ ఏలుబడిలో ఎమర్జెన్సీ విధించినప్పుడేమైంది? ఆ తర్వాత వచ్చిన జనతాపార్టీ ప్రభుత్వం ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను ఇష్టారాజ్యంగా రద్దుచేసినప్పుడు భంగపాటు తప్పలేదు. ఏకంగా 400 మంది సభ్యుల బలం ఉన్న రాజీవ్‌గాంధీ ఏకపక్షంగా వ్యవహరించినప్పుడు కూడా ఆయనకు చేదు అను భవాలే ఎదురయ్యాయి. 2020లో వచ్చిన సాగుచట్టాలు కూడా ఎన్డీయే సర్కారు ఉపసంహరించు కోక తప్పలేదు. ఏ విషయంలోనైనా తక్షణమే అమీతుమీ తేల్చుకోవాలనుకునే మనస్తత్వం వల్ల ఉన్న సమస్య కాస్తా మరింత జటిలమవుతున్నది. ఇటీవలి కాలంలో చట్టసభలు బలప్రదర్శన వేదికలవు తున్నాయి. సమస్య ఎదురైనప్పుడు దాని ఆధారంగా అవతలి పక్షం అంతరంగాన్ని బయటపెట్టి ప్రజలు గ్రహించేలా చేయటం అనే మార్గాన్ని వదిలి బాహాబాహీ తలపడటం అనేది దుష్ట సంప్రదాయం. అందువల్ల చట్టసభ అంటే సాధారణ పౌరుల్లో చులకన భావం ఏర్పడటం తప్ప సాధించే దేమీ ఉండదు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను ఎవరు అవమానించారు... ఎవరు నెత్తిన పెట్టుకున్నారన్న విషయమై ఏర్పడిన వివాదం కాస్తా ముదిరి పరస్పరం క్రిమినల్ కేసులు పెట్టుకోవటం వరకూ పోవటం విచారకరం. బీజేపీ ఎంపీలు అప్పటికే బైఠాయించిన ప్రధాన ద్వారంవైపునుంచే పార్లమెంటులోకి ప్రవేశించాలని కాంగ్రెస్ అనుకోవటం వల్ల బాహాబాహీకి దిగే పరిస్థితి ఏర్పడింది. వాస్తవానికి వేరే ద్వారంనుంచి వెళ్లమని భద్రతా సిబ్బంది చేసిన సూచనను రాహుల్ గాంధీ బేఖాతరు చేశారని, పైగా ఇతర సభ్యులను రెచ్చగొట్టారని బీజేపీ ఫిర్యాదు సారాంశం. దేశంలో ఏదో ఒకమూల నిత్యమూ సాగిపోతున్న విషాద ఉదంతాలు గమనిస్తే డాక్టర్ అంబేడ్కర్ నిజమైన వారసులెవరన్న అంశంలో భౌతికంగా తలపడిన రెండు పక్షాలూ సిగ్గుపడాల్సి వస్తుంది. ఒకపక్క పార్లమెంటులో ఈ తమాషా నడుస్తుండగానే తన పెళ్లికి ముచ్చటపడి గుర్రంపై ఊరేగుతున్న ఒక దళిత యువకుడిపై ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్‌లో ఆధిపత్య కులాలవారు దాడిచేసి కొట్టారన్న వార్త వెలువడింది. ఇది ఏదో యాదృచ్ఛికంగా కులోన్మాదులు చేసిన చర్య కాదు. దశాబ్దాలుగా ఇలాంటి ఘోరాలు సాగుతూనే ఉన్నాయి. తాము ఉపయోగించే బావిలో లేదా చెరువులో దప్పిక తీర్చుకున్నారన్న ఆగ్రహంతో దళితులపై దాడులు చేసే సంస్కృతి ఇంకా పోలేదు. చాలాచోట్ల రెండు గ్లాసుల విధానం ఇంకా సజీవంగా ఉంది. మన రాజ్యాంగం అమల్లోకొచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా చర్చిస్తుండగానే... డాక్టర్ అంబేడ్కర్ వారసత్వం గురించి పార్టీలు పోటీపడుతుండగానే వాస్తవ స్థితిగతులు ఇలా ఉన్నాయి. సైద్ధాంతిక విభేదాలను ఆ స్థాయిలో మాట్లాడుకుంటే, ఆరోగ్యకరమైన చర్చల ద్వారా అన్ని విషయాలనూ ప్రజలకు తేటతెల్లం చేస్తే మెరుగైన ఫలితం వస్తుంది. నిజానిజాలేమిటో అందరూ గ్రహిస్తారు. డాక్టర్ అంబేడ్కర్ తన జీవితకాలమంతా రాజీలేని పోరాటం చేశారు. మెజారిటీ ప్రజానీకం ప్రయోజనాలను దెబ్బతీసే భావాలనూ, చర్యలనూ అడుగడుగునా తీవ్రంగా వ్యతిరేకించారు. ఉద్యమాలు నిర్వహించారు. అంతేతప్ప అవతలిపక్షంపై హింసకు దిగలేదు. ఆయన వారసత్వం తమదేనంటున్నవారు వాస్తవానికి తమ చర్యల ద్వారా ఆ మహనీయుడి స్మృతికీ, ముఖ్యంగా ఆయన నాయకత్వంలో రూపొందిన రాజ్యాంగానికీ అపచారం చేస్తున్నామని గుర్తిస్తే మంచిది.

# మను'వాదం' బద్ధలైన వేళ!



కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్చరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్చరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్చరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

## ప్రారంభమైన భవానీ దీక్ష విరమణ



విజయవాడ : భవానీ దీక్ష విరమణ నేడు ప్రారంభమైంది. దీక్ష విరమణ చేసేందుకు భవానీలు భారీగా విజయవాడకు చేరుకుంటున్నారు. దీక్షల విరమణ కోసం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భవానీ విజయవాడకు తరలివస్తున్నారు. భవానీలు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రత్యేక యాప్‌ను ఏర్పాటు చేసింది. దీక్ష విరమణ నమోదు చేసుకోవడంతో పాటు ప్రసాదములు అడ్వాన్స్ బుక్ చేసుకునే అవకాశం కల్పించింది. ఈ క్రమంలో మూడు హోమ గుండాలకు దేవాలయం ఈవో కేఎస్ రామారావు అగ్ని ప్రతిష్టాపన చేశారు. భవానీల దీక్ష విరమణ కార్యక్రమం సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు జిల్లా ఉన్నతాధికారులను ఆదేశించారు. దుర్గమ్మ భక్తులకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూడాలని సీఎం చంద్రబాబు.. అధికారులకు సూచించారు. భవానీల దీక్ష విరమణ ప్రారంభం కానుండడంతో ఏర్పాట్లపై జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే సమీక్షా నిర్వహించారు. ఆ క్రమంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన్ చంద్రతోపాటు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## ఢిల్లీని ఆవరించిన దట్టమైన పొగమంచు



ఢిల్లీ: ఢిల్లీని దట్టమైన పొగమంచు శనివారం ఉదయం ఆవరించింది. ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 8 డిగ్రీ సెల్సియస్ గా, గరిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీ సెల్సియస్‌కు చేరుకునే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ(ఐఎండి) పేర్కొంది. ఢిల్లీలో మొత్తం వాయు నాణ్యత సూచిక (ఎక్యూఐ) 398గా నమోదైందని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇది 'తీవ్రమైన' కేటగిరికి దగ్గరగా ఉంటుందని పేర్కొంది. ఢిల్లీలోని ఆనంద్ విహార్‌లో గాలి నాణ్యత సూచి 414గా, సెక్టార్ 8లో 413, ఢిల్లీ యూనివర్సిటీ ఉత్తర క్యాంపస్‌లో 376, లోధి రోడ్‌లో 362గా నమోదు అయిందని పేర్కొంది. హిమాచల్ ప్రదేశ్, జమ్మూ మరియు కాశ్మీర్లోని మారుమూల ప్రాంతాలలో తీవ్రమైన చలిగాలుల పరిస్థితులను ఐఎండి అంచనా వేసింది. ఇది పంజాబ్, రాజస్థాన్‌లలో చలిగాలుల పరిస్థితులను కూడా అంచనా వేసింది.


## ఆ పదవికి అమిత్ షా అనర్హులు

### అంబేద్కర్‌పై వ్యాఖ్యలను ఖండించిన ఐద్వా



న్యూఢిల్లీ : భారత రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా చర్చ జరుగుతున్న సమయంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ అంబేద్కర్ గురించి చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని ఐద్వా పేర్కొంది. పైగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు మద్దతుగా నిలబడడం సిగ్గుచేటైన వ్యవహారమని విమర్శించింది. ఈ వ్యాఖ్యలతో హోం మంత్రి, బిజెపి-ఆర్ఎస్ఎస్ మనువాదీ వైఖరి బయటపడిందని వ్యాఖ్యానించింది. ఇటువంటి విపరీత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ఇక కేంద్ర హోం మంత్రి పదవిలో కొనసాగడానికి అర్హత లేదని ఐద్వా పేర్కొంది. ఈ వ్యాఖ్యలకు నిరసనగా ఇతర మహిళా సంఘాలు, ప్రజాస్వామ్య, లౌకిక వర్గాలతో కలిసి దేశవ్యాప్తంగా నిరసనలు చేపట్టనున్నట్లు ఐద్వా ప్రకటించింది.

## మోహన్ భగవత్ మరో కపట నాటకం



పూణె : ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ మరో కపట నాటకానికి తెర తీశారు. వారణాసిలో జ్ఞాన్ వాపి, మధురలో షాహి ఈద్గా, శంభాల్‌లోని షాహి జామా మసీదుల కింద ఆలయాలు ఉన్నాయంటూ ఒక వైపు మత విద్వేషాలను రెచ్చగొడుతూ, మరో వైపు మందిర్-మసీదు వివాదాలు తలెత్తుతుండడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. 'విశ్వగురు భారత్' అన్న అంశంపై సహజీవన్ అనే ఓ ఎన్‌జివో సంస్థ గురువారం నాడిక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మోసపూరిత ప్రకటనలకు పెట్టింది పేరైన ఆరెస్సెస్ చీఫ్ లెక్చరిస్తూ, "ఉగ్రవాదం, దుందుడుకుతనం, బలవంతపు చర్యలు, ఇతర దేవుళ్లను కించపరచడం మన దేశ లక్షణం కాదని" సెలవిచ్చారు. ఇతర మతాలను కించపరిచే ధోరణి పెరుగుతోందని, ఇది మంచిది కాదని అన్నారు. వారణాసిలో గ్యాన్‌వాపి మసీదు వివాదంపై తదుపరి సర్వేకు సంబంధించిన కేసులో విచారణను అలహాబాద్ హైకోర్టు వాయిదా వేసిన కొద్ది సేపటికే ఆరెస్సెస్ చీఫ్ ఈ సూక్తి ముక్తావళిని వినిపించడం గమనార్హం. దశాబ్దాల నాటి మసీదులు హిందూ ఆలయాలను కూలదోసి కట్టారంటూ కోర్టుల్లో సంఘ్ పరివార్ గ్రూపులు దేశవ్యాపితంగా కోర్టుల్లో పిటిషన్లు మీద పిటిషన్లు వేస్తూ, మత ఘర్షణలు రెచ్చగొడుతుంటే ఎన్నడూ నోరు మెదపని భగవత్ మత సామరస్యం, దయాగుణం గురించి లెక్చరిస్తున్నారు. అంబేద్కర్ గురించి రాజ్యసభలో అమిత్‌షా చేసిన అవమానకర వ్యాఖ్యలపై దేశవ్యాపితంగా నిరసనాగ్రహాలు వ్యక్తమవుతున్న తరుణంలో దాని నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే ఈ కపట నాటకానికి తెర తీసినట్లు పరిశీలకులు పేర్కొంటున్నారు. మత విభజనలు సృష్టించడం ద్వారా 'హిందూ లీడర్లు' కాలేరు, మసీదుల కింద శివలింగాల గురించి వెతకొద్దు, భారత్‌లో అందరూ సామరస్యంతో జీవిస్తున్నారని ప్రపంచానికి సందేశమివ్వాలి వంటి డైలాగులను ఆయన వల్లించారు. రైతుల ఉద్యమాన్ని ఆరెస్సెస్ కనుసన్నల్లోని బిజెపి ప్రభుత్వం ఒక వైపు అణచివేస్తుంటే, ఈయనగారు రైతుల పరిస్థితి పై మొసలి కన్నీరు కార్చారు. భగవత్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ ఎక్స్‌లో స్పందిస్తూ ఆరెస్సెస్ చీఫ్ మాటలను సంఘపరివార్‌కు శిరోధార్యం కావాలని అన్నారు

## 15కి చేరిన మృతుల సంఖ్య



ముంబయి : ముంబయి ఫెర్రీ ప్రమాదంలో మృతుల సంఖ్య 15కి చేరింది. ఈ ప్రమాదంలో గల్లంతయిన ఏడేళ్ల జోహాన్ పటాన్ అనే బాలుడి మృతదేహాన్ని శనివారం వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో బాలుని తల్లి కూడా చనిపోయింది. వీరు గోవాకి చెందినవారిగా అధికారులు గుర్తించారు. డిసెంబర్ 18వ తేదీన ముంబయి తీరంలో భారత నావికాదళానికి చెందిన స్పీడ్ బోట్ పట్టుతప్పి ప్రయాణీకుల ఫెర్రీని ఢకొట్టింది. దీంతో ఫెర్రీలో ప్రయాణిస్తున్న కొంతమంది ప్రయాణీకులు నీటిలో పడిపోయారు. నావికాదళం, కోస్ట్‌గార్డ్ దళాలు సహాయక చర్యల్లో పాల్గొని మృతదేహాలను వెలికితీశాయి. ఈ ప్రమాదంలో 13 మంది చనిపోయారు. తాజాగా మృతుల సంఖ్య 15కి చేరినట్లు పోలీసులు తెలిపారు. కాగా ఈ ఘటనపై పోలీసులు స్పందించారు. మహారాష్ట్ర మారిటైమ్ బోర్డ్ (ఎంఎంబి) 84 మంది ప్రయాణీకులకే అనుమతిచినిచ్చింది. కానీ ప్రమాదం జరిగిన రోజు అదనంగా ఆరుగురు ఫెర్రీలో ఎక్కారు. దీంతో ఓవర్‌లోడ్ కారణంగా పట్టుతప్పిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో ఎంఎంబి విచారణ ప్రారంభించింది. ఇన్‌ల్యాండ్ వెసెల్ చట్టాన్ని ఉల్లంఘించి ప్రయాణీకుల్ని ఎక్కువమంది ఫెర్రీలోకి ఎక్కించడం వల్ల దాని లైసెన్స్‌ను ఎంఎంబి రద్దు చేసింది. మరోవైపు నేవీ క్రాఫ్ట్ డ్రైవర్‌పై కొలాబా పోలీస్ స్టేషన్‌పై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

# ప్రజా సమస్యలపై చర్చలేకుండానే..

### ముగిసిన పార్లమెంట్
### లోక్‌సభలో 20, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు
### రెండింటిలోనూ కలిపి కొత్తగా ఏడు బిల్లులకు ఆమోదం
### వాయిదాలు..అంతరాయాలతో విలువైన సమయం వృధా



న్యూఢిల్లీ - పార్లమెంట్ శీతాకాల సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. నవంబర్ 25న ఈ సమావేశాలు ప్రారంభమైన విషయం విదితమే. మొత్తం 26 రోజులకుగానూ.. లోక్‌సభలో 20 రోజులు, రాజ్యసభలో 19 రోజులు కార్యకలాపాలు జరిగాయి. పార్లమెంట్ ముగిసిన అనంతరం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, సహాయ మంత్రులు అర్జున్ రామ్ మేఘ్వాల్, ఎల్.మురుగన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ పనితీరుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. లోక్‌సభలో 54.5 శాతం, రాజ్యసభలో 40 శాతం ఉత్పాదకత జరిగింది. కొత్తగా ఐదు బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టగా లోక్‌సభలో నాలుగు, రాజ్యసభలో మూడు బిల్లులు ఆమోదం పొందాయి. భారతీయ వాయుయాన్ విధేయక్ బిల్లుకు ఉభయ సభల్లోనూ ఆమోదం లభించింది. 75 ఏండ్ల రాజ్యాంగంపై ప్రత్యేక కార్యక్రమం జరిగింది. అందులో స్మారక నాణెం, స్టాంప్, రెండు పుస్తకాలను విడుదల చేశారు. అలాగే, రాజ్యాంగంపై ఉభయ సభల్లోనూ చర్చ జరిగింది. లోక్‌సభలో 15.43 గంటల పాటు జరిగిన చర్చలో 62 మంది ఎంపీలు పాల్గొన్నారు. రాజ్యసభలో 17.41 గంటల పాటు జరిగిన చర్చలో 80 మంది సభ్యులు పాల్గొన్నారు. లోక్‌సభలో ప్రధాని మోడీ, రాజ్యసభలో కేంద్ర హౌం మంత్రి అమిత్ షా చర్చకు సమాధానమిచ్చారు. రాజ్యసభలో అమిత్‌షా చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన అంబేద్కర్‌ను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో, బీజేపీ ఆత్మరక్షణలో పడింది. అలాగే, 2024-25 సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌పై లోక్‌సభలో 7.21 గంటల పాటు చర్చ జరిగింది. సప్లిమెంటరీ డిమాండ్స్ అండ్ గ్రాంట్స్‌ను ఆమోదించారు. అలాగే వివాదాస్పద జమిలీ ఎన్నికల (ఒకే దేశం.. ఒకే ఎన్నిక)కు సంబంధించి రెండు రాజ్యాంగ సవరణ బిల్లులలో రాజ్యాంగ (129) సవరణ బిల్లును లోక్‌సభ, రాష్ట్రాలకు ఏకకాలంలో నిర్వహించడానికి, కేంద్ర పాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టే ప్రయత్నం చేశారు. తగిన మెజారిటీ లేకపోవడంతో ఈ రెండు బిల్లులపై 39 మందితో జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) వేశారు. అయితే ఈ పార్లమెంట్ సమావేశాలను అదానీ ముడుపుల వ్యవహారం, అంబేద్కర్‌ను అవమానిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలతో పాటు ప్రభుత్వ వైఖరికి సంబంధించిన అంశాలు కుదిపేశాయి.

### అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్షాల ఆందోళన

శుక్రవారం లోక్‌సభ ప్రారంభం కాగానే జమిలీ బిల్లును జేపీసీకి పంపాలనే తీర్మానంపై లోక్‌సభ ఆమోదం తెలిపింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలపై ప్రతిపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. వారి ఆందోళన కొనసాగుతుండగానే స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. ఆ సమయంలో ప్రధాని కూడా సభలో ఉన్నారు. వన్ నేషన్.. వన్ ఎలక్షన్ బిల్లుపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన జేపీసీలో 12 మంది రాజ్యసభ సభ్యులకు చోటు కల్పించాలని అర్జున్ మేఘ్వాల్ ప్రవేశపెట్టిన తీర్మానానికి రాజ్యసభ ఆమోదం తెలిపింది. ఆ తర్వాత, అమిత్ షా వ్యాఖ్యలపై సభలో ప్రతిపక్ష ఎంపీలు నిరసనకు దిగడంతో రాజ్యసభను నిరవధికంగా వాయిదా వేశారు.

### అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీల ఆందోళన

శుక్రవారం ఉదయం ఉభయసభల ప్రారంభానికి ముందు పార్లమెంట్ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఇండియా బ్లాక్ ఎంపీలు ఆందోళన చేపట్టారు. అంబేద్కర్‌పై అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వారు తప్పుబట్టారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్‌ను అవమానించిన ఆయన రాజీనామా చేయాలని నినాదాల హోరెత్తించారు. సభ్యులంతా అంబేద్కర్ చిత్రపటాలతో ఆందోళనలో పాల్గొన్నారు. జైభీం అంటూ నినాదాలిచ్చారు.

### వృధా

పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఉభయ సభలు వాయిదాలు, అంతరాయాలను ఎదుర్కొన్నాయి. మూడో సెషన్‌లో 65 గంటలు, మొత్తం మూడు సెషన్‌లలో కలిపి 70 గంటలకు పైగా సమయాన్ని కోల్పోయాయి. నవంబర్ 25న ప్రారంభమైన ఈ సమావేశాలు మూడు విడతలుగా కొనసాగాయి. డిసెంబర్ 19న లోక్‌సభలో ఘర్షణ, ప్రతిపక్ష ఎంపీల నిరసనల నేపథ్యంలోనే పార్లమెంటు సమావేశాలు ముగిశాయి. శుక్రవారం ఉభయసభలూ నిరవధికంగా వాయిదాపడ్డాయి. కాగా, అధికారిక సమాచారం ప్రకారం లోక్‌సభ మొదటి సెషన్‌లో 5.37 గంటల సమయం వృధా అయ్యింది. రెండో సెషన్‌లో 1.53 గంటలు, ముగింపు సెషన్‌లో ఆశ్చర్యకరంగా 65.15 గంటల సమయాన్ని లోక్‌సభ కోల్పోయింది. లోక్‌సభ తొలి సెషన్‌లో 7 గంటలు, రెండో సెషన్‌లో 15 గంటలు, మూడో సెషన్‌లో 20 గంటల పాటు సమావేశాలు జరిగాయి. తొలి సెషన్‌లో ఏడు గంటలు, రెండో సెషన్‌లో 33 గంటలకుపైగా, మూడో సెషన్‌లో 21.7 గంటల పాటు చర్చల్లో ఎంపీలు పాల్గొన్నారు. మరోవైపు, రాజ్యసభ తొలి సెషన్‌లో 34.16 గంటల పాటు చర్చ జరిగింది. రెండో సెషన్‌లో చర్చా సమయం 115.21 గంటలకు పెరిగింది. అయితే, మూడో సెషన్‌లో చర్చల సమయం 62 గంటల కనిష్టస్థాయికి పడిపోయింది.

# వలసలు ఆగేదెలా?




విశ్వవ్యాప్తంగా అధిక సంఖ్యలో పెరుగుతున్న వలసలను పరిశీలించిన ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ 1990 డిసెంబర్ 18న జరిగిన సమావేశంలో 'వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ' గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ప్రపంచ వ్యాప్తంగా వలస వెళ్తున్న పౌరులందరి కోసం డిసెంబర్ 18ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ప్రకటించింది. ఆనాటి నుండి ప్రతి సంవత్సరం 'డిసెంబర్ 18 అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం' గా జరుపుకుంటున్నారు. వలస అంటే బతుకు దెరువు కోసం లేదా ఆర్థికాభివృద్ధి కోసం చేసుకునే 'నివాస మార్పు' గా భావించవచ్చు. వలసల వల్ల ఆటంకాలు ఎదురైనా కూడా అభివృద్ధి, మానవ వికాసం జరిగే అవకాశం ఉంది. ప్రజలు వలసలతో పలు అవకాశాలను పొందగలుగుతున్నప్పటికీ కష్టాలను కూడా ఎదుర్కోవలసి వస్తున్నది. వలసలు లేకుండా ప్రపంచ అభివృద్ధి లేదేమో అనిపిస్తుంది. వలసలకు ఎన్నో కారణాలు ఉన్నాయి. వలస అనేది వెళ్లేలా నెట్టివేయబడే పరిస్థితులు కొన్నైతే, ఉన్నచోట పరిస్థితులు అనుకూలంగా లేక మరొక చోట ఆకర్షణీయంగా ఉండడం మరొక కారణం. పేదరికం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు ఒక కారణమైతే, అధిక వేతనాలు, మెరుగైన జీవనం, ఇతర ప్రాంతాల్లోని అనుకూల పరిస్థితులు వలస వెళ్లడానికి మరొక కారణంగా చెప్పవచ్చు. పని కోసం, బతుకుదెరువు కోసం పల్లెల నుంచి పట్టణాలకు, నగరాలకు గానీ, ఒక రాష్ట్రం నుంచి మరొక రాష్ట్రానికి గానీ వలస వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారు. ఒక దేశం నుంచి మరొక దేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారు. ఉన్న ఊర్లో ఉపాధి కరువై బతుకుదెరువు కోసం వేరే ప్రాంతాలకు, దేశాలకు వెళ్లేవారు కొందరు, మరింత మెరుగైన జీవితం కోసం, అధిక సంపాదన కోసం వెళ్లేవారు మరికొందరు. కొన్ని మిలియన్ల వలసదారులు చేసిన సహకారాన్ని గుర్తుంచుకొని వారిని గౌరవించుకోవలసిన అవసరం ఉంది. వలసదారుల వల్ల సమాజానికి కలిగే ప్రయోజనం ప్రజలకు తెలిస్తే, వలసదారులను గౌరవిస్తూ వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడవచ్చు. ఈ చొరవపై ఆధారపడి డిసెంబర్ 18 వలస హక్కుల అంతర్జాతీయ, వలసదారుల హక్కులపై అంతర్జాతీయ వలస దినోత్సవం ఐక్యరాజ్యసమితి ప్రకటన ఒక ముఖ్యమైన దశగా భావించవచ్చు. ఇది వలసదారుల రక్షణకు సంబంధించిన వారందరికీ ఉపయుక్తంగా ఉంది. మానవ హక్కులు, వలసదారుల ప్రాథమిక స్వేచ్ఛపై సమాచారాన్ని వ్యాప్తి చేయడం, అనుభవాలను పంచుకోవడం, వలసదారుల రక్షణను నిర్ధారించడానికి చర్యలు చేపట్టడం ద్వారా, ఈ రోజుకు గౌరవం ఇవ్వవచ్చునని చాలా దేశాలు దీనిని ఆమోదించాయి. ఇంకా ఆమోదించని దేశాలు కూడా ఉన్నాయి. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం రోజు ప్రతి దేశంలోని వలసదారులను గుర్తించి వారి సేవలను అభినందిస్తూ, వారికి ఉన్న ప్రాథమిక హక్కులకు ఎలాంటి భంగం కలుగనీయమనే ధైర్యం ఇవ్వవలసిన అవసరం ఉంది. వారికి గౌరవాన్ని కల్పించడం వల్ల వారి సేవతో దేశాభివృద్ధి జరుగుతున్న విషయం మరిచిపోవద్దు. ప్రవాసులకు అన్ని విధాలుగా రాయితీలు కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తే అనతి కాలంలో అభివృద్ధిని సాధించవచ్చు. ప్రపంచమంతా కలసి ఒక యూనిట్ గా మారుతున్న తరుణంలో వలస అనేది నిరంతరం జరిగే ప్రక్రియగా మనం భావించవచ్చు. గత చరిత్రను పరిశీలన చేస్తే కారణం ఏదైనా వలస అనేది సాధారణం అనే విషయం మనకు అర్థమవుతుంది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారత దేశంలో స్వస్థలాల నుంచి వేరే చోటికి తరలివెళ్లే వారి సంఖ్య 45.5 కోట్లు. ఇది క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం ప్రతి సంవత్సరం దాదాపు కోటి 40 లక్షల మంది ఒక చోటు నుండి మరో చోటుకు వలసలు చోటుచేసుకుంటున్నాయని లెక్కలు తెలుపుతున్నాయి. 1979లో అంతర్ రాష్ట్ర వలస కార్మిక చట్టం వచ్చింది. వేతనాలు, సంక్షేమం, ఉద్యోగ భద్రత, పని పరిస్థితులు మెరుగుపరచడం, శ్రమ దోపిడీని నిరోధించడం ఈ చట్టం ప్రధాన ఉద్దేశం. చట్టం ఉన్నప్పటికీ అమలు అనేది పగడ్బందీగా జరగాలికదా. ప్రపంచ వ్యాప్తంగా 130కి పైగా దేశాలలో మూడు కోట్ల మంది ప్రవాస భారతీయులు, భారత సంతతి ప్రజలు నివసిస్తున్నారని ఒక అంచనా. తెలంగాణ ప్రాంతం నుంచి 1970లో వలసలు ప్రారంభమయ్యాయి. అప్పుడే గల్ఫ్ దేశా ల్లో పెట్రోల్ నిల్వలు బయటపడటంతో అక్కడ కూలీల అవసరం ఏర్పడింది. ఇక్కడ బతుకు దెరువులేని రైతులకు, వ్యవసాయ కూలీలకు అక్కడ మంచి అవకాశం దొరికింది. తెలంగాణ నుంచి గల్ఫ్ దేశాలకు వలస వెళ్తున్న కార్మికులు తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేలా చూస్తున్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల జైలుపాలు అవుతున్న వారిని ఆదుకోవడంలో వెనుకబడి వున్నాం. ప్రమాదవశాత్తు మరణించిన వలసదారుని మృతదేహం సొంత గ్రామానికి చేర్చడం అనేది ఇప్పుడు కష్టంగా ఉంది. కుటుంబాన్ని వదిలి పొట్టకూటి కోసం వెళ్లిన వలస కార్మికులకు అక్కడి ప్రభుత్వాలు, ఇక్కడి ప్రభుత్వాలు అండగా ఉండి జరగరాని ఘోరం ఏదైనా జరిగితే వెంటనే తగు చర్యలు తీసుకొని లబ్ధి చేకూర్చవలసిన బాధ్యత ఇరు దేశాల ప్రభుత్వాలపై ఉంది. ఒకప్పుడు ఒక గ్రామం నుండి మరొక గ్రామానికి మాత్రమే వలస వెళ్ళేవారు. కానీ నేడు గ్రామాలను దాటి ఒక జిల్లా నుండి మరొక జిల్లాకు, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి వలసపోవడం అనేది సర్వసాధారణం అయిందని మనం చూస్తున్నాం. ప్రవాసులుగా వెళ్లినవారి ఇప్పుడిప్పుడే వ్యాపార రంగంలో రాణిస్తున్నారు. రాజకీయ రంగంలో కూడా కొంతమంది అడుగుపెట్టి విజయాలు సాధించిన సందర్భాన్ని మనం గుర్తించవచ్చు. తమ ఉనికిని కాపాడుకుంటూ, మాతృదేశంపై మమకారం చూపుతూ మరెందరికో సహకారాన్ని అందిస్తున్న.. 'ఏ దేశమేగినా ఎందుకాలిడిన పొగడరా నీ తల్లి భూమి భారతిని' అనే మాటను నిజం చేయాల్సిన బాధ్యత కూడా ప్రవాసుల మీద వుంది.

## మహిళలకు ఉచిత బస్ పథకం...అమలు దిశగా ఏపీ సర్కారు కీలక నిర్ణయం

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై తాజాగా దృష్టి సారిస్తోంది. ఇందులో ప్రధానంగా మహిళల ప్రయాణానికి ఉచిత బస్ సౌకర్యం అందించేందుకు ప్రభుత్వం కీలక అడుగులు వేసింది. ఈ పథకం అమలుపై సమగ్రమైన అధ్యయనం చేయడానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

### మంత్రుల కమిటీ ఏర్పాటు

రాష్ట్ర రవాణా శాఖ మంత్రిని చైర్మన్‌గా నియమించి, హోం శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రులను సభ్యులుగా చేర్చుతూ గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ కమిటీని ఏర్పాటు చేశారు. దీంతో రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి నేతృత్వంలో హోం మంత్రి అనిత మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిలు ఈ కమిటీలు సభ్యులుగా వ్యవహరించబోతున్నారు

### పథకం అమలవుతున్న రాష్ట్రాల పర్యటన - అధ్యయనం

గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌ని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులలో అనేక అంశాలని పేర్కొంది. ప్రధానంగా ఇప్పటికే ఈ పథకం అమలవుతున్న రాష్ట్రాలను సందర్శించి, అక్కడి అమలు విధానాన్ని పరిశీలించి, అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఈ కమిటీకి స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చింది.



### ఏ రాష్ట్రాల్లో అమలవుతోంది?

మహిళల ప్రయాణ సౌకర్యం కోసం ఉచిత బస్ పథకాన్ని అమలు చేసిన కొన్ని రాష్ట్రాల్లో ఈ విధానం విజయవంతంగా కొనసాగుతోంది. కేరళ, తమిళనాడు, తెలంగాణ, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో ఈ పథకం అమలవుతోంది.

### కమిటీ నివేదిక దేనిపై ఉండబోతోంది

ప్రధానంగా ఈ క్యాబినెట్ పలు కీలక అంశాలపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాల్సి ఉంటుంది. ఎంతమంది మహిళలు ఉచిత బస్సు సౌకర్య పథకాన్ని వినియోగించుకునే అవకాశం ఉంది? ప్రస్తుతం రాష్ట్రంలో సరాసరి ప్రయాణించే మహిళల సంఖ్య ఎంత? పథకం అమలైన తర్వాత ఇతర రాష్ట్రాల్లో పెరిగిన ఆక్యుపెన్సి ఎంత? అందుకు అవసరమైన బస్సులు ఎన్ని? ఏ బస్సు సర్వీసులలో ఈ పథకాన్ని అమలు చేయాలి? కేవలం జిల్లాల వరకు మాత్రమే దీన్ని పరిమితం చేయాలనా? లాంటి అనేక అంశాలపై ఈ కమిటీ నివేదిక ఇవ్వబోతుంది

### సూపర్ సిక్స్ పథకాల్లో భాగం

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల్లో ఇది ఒకటిగా ఉంది. ఇప్పటికే ఇందులో భాగంగా దీపం పథకాన్ని అమలు చేసి సంవత్సరానికి మూడు వంట గ్యాస్ సిలిండర్స్ ఉచితంగా అందించే పథకానికి ఇటీవలనే స్వీకారం చుట్టింది రాష్ట్ర ప్రభుత్వం. దీపావళి నుంచి ఈ పథకం ప్రస్తుతం అమల్లో ఉంది. ఈ పథకం ద్వారా మహిళలకు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని ఉచితంగా అందించడమే ప్రధాన లక్ష్యంగా ఉంది. మిగతా ఐదు పథకాలతో పాటు ఈ పథకం కూడా త్వరలో అమలులోకి రానుంది ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మహిళలకు ప్రయాణంలో ఆర్థిక భారం తగ్గించడంలో తోడ్పడుతుందన్న అభిప్రాయం ప్రభుత్వానిది. పథకం పూర్తి స్థాయిలో అమలవ్వడం ద్వారా మహిళలు మరింత స్వేచ్ఛగా, సురక్షితంగా ప్రయాణించగలగడం సాధ్యమవుతుందన్నది ప్రభుత్వ వర్గాల వాదన

Editor,Printer,Publisher,Owner By:Kotlapalli Fouziya,Printed At by M/s Fouziya Publication,Door No:26-4-1273/3,Melapuram,Hindupur.Sri Sathya Sai district, Andrapradesh - 515201, bharathreporter@gmail.com,Cell: 9059679786 RNI No.APTEL/ 2023/88573.